

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 23 జనవరి 2026 | 16 పేజీలు







# మొదలైన మున్సి "పల్స్"

సూర్య కోరుట్ల

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తుందన్న సమాచారం తెలియడంతో కోరుట్ల పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది,పలాన వార్డులో పలాన పార్టీ టికెట్ తెచ్చుకుంటుమని మాజీ కొత్త నాయకులు ప్రచారం ముమ్మరం చేసుకుంటున్నారు.అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండగా ,ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ బీజేపి గట్టి పోటికి సై అంటున్నాయి..మరీ ఈ పోటిలో ఎవరి బలం ఎంతుంది అనేది రాబోయే కాలంలో తెలుస్తుంది,అంతకముందు సూర్య పత్రిక క్షేత్రస్థాయిలో ఏ పార్టీ బలం ఎంతుంది,ఓటర్ల "నాడీ" ఏంటి అని తెలుసుకునే ప్రయత్నం చేసింది...

2లో

- నోటిఫికేషన్ రాకముందే పట్టణంలో పండగ వాతావరణం...
- టికెట్ నాకంటే నాకు అంటు వార్డుల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు
- బీఆర్ఎస్ కంచుకోటకు కళ్లెం వేసేందుకు పావులు కదుపుతున్న కాంగ్రెస్..
- జెండా ఎగరవెయ్యాలని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపి...

### అభివృద్ధి మా విధానం....

# హిందుత్వం మా నినాదం

- కేంద్ర నిధులతోనే కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీల్లో అభివృద్ధి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ విజయ గణపతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట
- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి

సూర్య ధర్మపురి

2లో






# మొదలైన మున్సి"పల్స్"



**సూర్య కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని మొత్తం 33 వార్డులు ఉన్నాయి,మొత్తం ఓటర్ల సంఖ్య 63,5007 కాగా అందులో 30,604 పురుషుల ఓట్లు,32,901 మహిళల ఓట్లు ఉండగా ఇతరులది రెండు ఓట్లు ఉన్నాయి,ఈ మున్సిపల్ ఎన్నికల్లో 8 జనరల్,6 బీసీ,జనరల్ మహిళ 9,బీసీ మహిళ 6,ఎస్సీ 3,ఎస్సీ మహిళ ఒకటిగా రిజిస్ట్రేషన్లు కేటాయించారు.ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కాగా ఇకా ఎన్నికల నోటిఫికేషన్ రావటమే ఆలస్యం, అభ్యర్థులు రాజకీయ రణరంగంలో దిగేందుకు ఉత్సాహంగా ఉన్నారు...

## - కాంగ్రెస్ పార్టీలో గెలుపు గుర్రాలు...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగటంతో ఆ పార్టీ ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుంది,అందుకే గెలుపు గుర్రాలను బరిలో దించేందుకు ప్రణాళికలు రచిస్తుంది,గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇతర పార్టీలోకి వెళ్లిన నాయకులు ఇప్పుడు సొంతగూటికి వచ్చి విజయం సాధించాలని చూస్తున్నారు,అందుకు తగ్గట్టుగా ఏ వార్డులో ఏ అభ్యర్థి బరిలో ఉంటే పార్టీకి లాభం జరుగుతుంది అనే కోణంలో వ్యూహాలు రచిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి పోటి చెయదలిచిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలపటంతో భారీగా దరఖాస్తులు వచ్చాయి,ఒక్కో వార్డుకు ముగ్గురు నుండి నలుగురు చొప్పున పోటి చేసేందుకు సిద్దమవుతున్నారు. అందుకు తగ్గట్టుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ జువ్వాడి నర్శింగారావు, అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణ రావును కలిసి టికెట్ తమకు కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలుస్తామని నమ్మబలుకుతున్నారు.ముందుగా అందరిని సంతృప్తి పరచి గెలుపుకు అవకాశం ఉన్నవాళ్లకు బీ-ఫామ్ ఇచ్చేందుకు నాయకులు సిద్దమవుతున్నారు...

## - బీఆర్ఎస్ మార్క్ ఉంటుందా...

గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ కోరుట్లలో పెద్దసంఖ్యలో కౌన్సిలర్లను గెలుచుకుంది,చైర్మెన్ పదవి కూడా ఆ పార్టీకే వరించింది,అలాగే గతంలో ఎమ్మెల్యే గా ఉన్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పట్టణంలో మంచి పట్టు సాధించారు,ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సుడిగాలి పర్యటన చేస్తూ చాకచక్యంగా వ్యవహారిస్తున్నారు.అయితే కాంగ్రెస్ కు ఉన్నంత క్రేజ్ బీఆర్ఎస్‌కు లేదని చెప్పాలి,కానీ ఆయా వార్డుల్లో ఏ వ్యక్తి బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉంటుందనే కోణంలో పలు సర్వేలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తుంది. కల్వకుంట్ల సంజయ్ కు కేటీఆర్ అత్యంత ఆప్తుడు కావటం వల్ల కోరుట్ల,మెట్ పల్లి మునిసిపాలిటీ ఎన్నికలను సవాల్ గా తీసుకొని ముందుకు వెళు తున్నట్టు తెలుస్తుంది.??ఇదిలా ఉంటే గతంలో గెలిచినవాళ్లకు ఆ వార్డుల్లో గెలిచే అవకాశం ఉంటుందా అనే కోణంలో వ్యూహాలు రచిస్తున్నారు...

## - బీజేపి బలబడుతుందాలి ..

ఈ సారీ బీజేపి పార్టీ కూడా బలమైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు చూస్తున్నారు,మెట్ పల్లికి చెందిన ప్రముఖ వైద్యుడు చిట్నేని రఘు కీలకంగా వ్యవహారిస్తూ ఈ ఎన్నికల్లో గతంలో రానటువంటి సీట్లు సాధించేలా స్థానికంగా ఉన్న బీజేపి నాయకులతో మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తుంది,స్థానికంగా ఉన్న ఓ ప్రముఖ వైద్యుడు గతంలో ఇతర పార్టీలో ఉండగా ఇప్పుడు కోరుట్ల మునిసిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర వహిస్తున్నట్టు తెలుస్తుంది...మొత్తనికైతే మూడు పార్టీల నాయకులు ఎవరికి వారే తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు...

## - చైర్మెన్ గిరి"జనరల్ మహిళ బహు"పారాక్

కోరుట్ల మునిసిపల్ చైర్మెన్ స్థానాన్ని జనరల్ మహిళ కు కేటాయించటంతో ఇన్నిరోజులవరకు తమే చైర్మెన్ అని చెప్పుకునే నాయకులు తమ భార్యలను బరిలోకి దించేందుకు చూస్తున్నారు,కీలక వార్డుల్లో చైర్మెన్ బరిలో ఉన్నవాళ్లకు బాధ్యతలు అప్పజెప్పుతున్నారు.ఇప్పటినుండే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇంటింటా తిరుగుతున్నారు.ఈ నేపథ్యం లో మహిళలు ఎక్కువగా వార్డుల్లో కనిపించటం విశేషం.. గతంలో చైర్మెన్ గా గెలిచిన వాళ్లు ఈ సారీ మళ్లీ తమ ఉనికి చాటుకునేందుకు చూస్తున్నారు,అందులో భాగంగానే ఇప్పటికే రాజకీయ క్రీడా లో నిమగ్నమయ్యారు...

## - ఓటర్ పల్స్ కోసం రాజకీయనాయకవైద్యుడి అవతారం

ఓటర్లు ఎప్పటికి ఎవరికి దొరకరూ ఎప్పుడు ఎలా స్పందిస్తారో,ఎప్పుడు ఎవరిని ఎత్తుకుంటారో ఎవరిని తొక్కేస్తారో తెలియదు,ఓటర్ల నాడీ పట్టుకోవటం అంత సులువుకాదు,కానీ ఓటర్ పల్స్ కోసం రాజకీయ నాయకుడు వైద్యుడిగా మారుతున్నాడు,ఇప్పటినుండే దావత్ లు,మందు పార్టీలు,కులసంఘాలతో సమావేశాలు,యువకులతో మీటింగ్ లు,మహిళలు అయితే తమ మహిళ మిత్రులను చేసుకొని దండాలు పెడుతున్నారు...ఇంకా ఎన్నికల షెడ్యూల్డ్ రాకముందే ఇలా ఉంటే వచ్చాకా ? ఇకా చెప్పేదేనుంది ఓటరు పల్స్ కోసం ప్రతినాయకుడు వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచిస్తారు...

# అభివృద్ధి మా విధానం....హిందుత్వం మా నినాదం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జరిగిన అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నేత కనుమల్ల విజయ గణపతి కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. విజయగణపతి దంపతులిద్దరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే సాధ్యమైందని తెలిపారు. స్మార్ట్ సిటీ, అమ్రుత్ 1, 2, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతోపాటు 14, 15, 16వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులతోనే కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోఅభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో "అభివృద్ధి మా విధానం... హిందుత్వమే మా నినాదం" పేరుతో ప్రజల వద్దకు వెళతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నయని తెలియడంతో ఓట్ల కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పేరుతో కాంగ్రెస్ నేతలు హడావుడి చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి ఏం లాభమని, గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. బీజేపీని ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకురావడంతోపాటు సీఎస్సార్ నిధులను సైతం తీసుకొచ్చి అభివ్రుద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో అరుదైన గుడ్లగూబ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో ఓ అరుదైన సంఘటన చోటుచేసుకుంది.కార్యాలయ ప్రాంగణంలో తెల్లటి ఆకారంతో పోలిన గుడ్లగూబ కనిపించడంతో అక్కడున్న ఉద్యోగులు,పట్టణ ప్రజలు ఆశ్చర్యానికి లోనైనారు.గుడ్లగూబకు వీపు భాగంలో గాయం కావడంతో కదలలేని స్థితిలో ఉన్నట్లు ఎల్ఐసీ సిబ్బంది గుర్తించారు.అరుదైన జాతికి చెందిన గుడ్లగూబ కావడంతో దానిని చూడటానికి పలువురు ఆసక్తి తిలకించారు.ఈ విషయాన్ని గమనించిన ఎల్ఐసీ కార్యాలయ సిబ్బంది వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు గుడ్లగూబను సురక్షితంగా చికిత్స కోసం తరలించేందుకు చర్యలు తీసుకున్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ జోనల్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

**సూర్య కరీంనగర్**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల (జనవరి 1-31, 2026)లో భాగంగా కరీంనగర్ ఆర్టీసీ జోనల్ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. జోనల్ ఆసుపత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. ఎ.వి. గిరిసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. రీజనల్ మేనేజర్ బి. రాజు స్వచ్ఛంద రక్తదాతలను అభినందించారు. రెడ్ క్రాస్ తరఫున ఛైర్మెన్ కేశవరెడ్డి, సెక్రటరీ రాధాకృష్ణ, డా. ఎం.ఎల్.ఎన్. రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతి రెడ్డి, పి. మల్లేశం, వర్క్స్ మేనేజర్ ప్రణీత్, డిపో మేనేజర్లు ఐ. విజయమాధురి, ఎం. శ్రీనివాస్, ఎడబ్ల్యూఎం కిషన్ రావు పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్, డిపో మేనేజర్ ఎం. శ్రీనివాస్, ఎడబ్ల్యూఎం కిషన్ రావుతో పాటు మొత్తం సుమారు 70 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**సూర్య ధర్మపురి:**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరలు, ఇందిరమ్మ ఇళ్ల ఇంటి నెంబర్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. మహిళల ఆర్థిక భద్రతతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ, మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని అన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇంటి నెంబర్ రాని వారు ఇంకా ఉంటే వారికి కూడా త్వరలోనే పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.







నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 23 జనవరి 2026 3

# స్తంభంపల్లిలో సందర్శించిన ఇంచార్జి కలెక్టర్

## - ఆకట్టుకుంటున్న చిత్రాలు, పెయింటింగ్ - నూతన హంగులతో ప్రీ ప్రైమరీ విద్యాలయాలు సిద్ధం

**సూర్య బోయినపల్లి**

బుడి బుడి అడుగుల బాలలు బడికి ఆనందంగా వచ్చేలా... వారికి పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా తీర్చిదిద్దారు బడిని.పీఎంశ్రీలో భాగంగా సమగ్ర శిక్ష కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్లు మంజూరు అయ్యాయి. ఇందులో భాగంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లిలో ప్రీ ప్రైమరీ విద్యాలయా





నికి నూతన హంగులతో సిద్ధం చేశారు. ప్రాథమిక విద్య అంశాలపై అవగాహన వచ్చేలా వివిధ రంగులతో చిత్రాలు, పెయింటింగులు, ఫర్నిచర్ ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఆ విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. పిల్లల ఫ్రెండ్లీ చిత్రాలు, పెయింటింగ్‌లు, ఫర్నిచర్ ఏర్పాటు చేయగా ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఎందరు విద్యార్థులు చదువుతున్నారు? ఏమి ఏమి నేర్పిస్తున్నారో ఆరా తీశారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పదమూడు మండలాల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొనసాగుతున్నాయి. అనంతరం అదే ఆవరణలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్‌కు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వార్షిక పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని సూచించారు. ఈ స్కూళ్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచేలా కృషి చేయాలని టీచర్లను ఆదేశించారు.కార్యక్రమంలో డీఈఓ వినోద్ కుమార్, తహసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీఓ శ్రీధర్, డీఈఓ కార్యాలయ అధికారి శైలజ, సర్పంచ్ అశోక్ పాల్గొన్నారు.



## ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

### - కలెక్టర్‌కు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం

**సూర్య బోయినపల్లి**



భారతీయ జనతా పార్టీ బోయినపల్లి మండల శాఖ అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలంలోని ముంపు గ్రామాలైన నీలోజిపల్లి, కొదురుపాక, మానువాడ, వరదవెల్లి గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌ని కలిసి వినతి పత్రం అందజేశాము.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండమ్ శ్రీనివాస్ రెడ్డి, అన్నమల్ల మోహన్ బాబు, శరత్, సారంపల్లి రాజు, నర్సయ్య, మధుకర్, మహేశ్, సాయికుమార్, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**సూర్య, ముస్తాబాద్**




వార్షిక తనిఖీల్లో భాగంగా ముస్తాబాద్ మండలంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు క్రైమ్ రికార్డులు పరిశీలించారు.అనంతరం సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.అక్రమ మద్యం,రవాణా,జూదం,మహిళలు పిల్లలపై నేరాలు వంటివి జరక్కుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. డి.ఎస్.పి నాగేంద్ర చారి, సిఐ మొగిలి, ఎస్సై గణేష్, సిబ్బంది తనతో ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పరిరక్షణలో భాగస్వాములు కావాలి

### - ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షణ బాగస్వాములు కావాలని సర్పంచ్ మామిడి రాజు అన్నారు.గురువారం మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా సుమారు 15 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు, స్థిరమైన అభివృద్ధిని సాధించడమే ప్రధాన ఉద్దేశ్యంగా పెట్టుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కూనబోయిన వేణు, వార్డు సభ్యులు మామిడి సుశీల, చేరాల వంశీ, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్, కూనబోయిన ఎల్లవ్వ, మాజీ వార్డు సభ్యులు గడ్డం రమాదేవి-రవీందర్, నాయకులు ఒగ్గు రమేష్, కొట్టె వెంకన్న, అవారు బాలయ్య, ఎర్రోజు రవితేజ, దయ్యాల మహేష్, యువజన సంఘాల నాయకులు గడ్డం మహేందర్, ఎర్రోజు సంతోష్, రాము, ఉపాధి హామీ కూలీలు, మహిళలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన సర్పంచ్ అనుముల భాస్కర్

**సూర్య బోయినపల్లి**



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా బోయినపల్లి మండలం నిలోజ్ పల్లి నూతన సర్పంచ్ అనుమల భాస్కర్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సర్పంచ్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాన్ని అభివృద్ధి పదములో నడిపించాలని సూచించారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ కత్తెరపాక కొండయ్య, జిల్లా నాయకులు గుంటి శంకర్ తదితరులు ఉన్నారు.

## గ్రామసభ తీర్మానంతో అక్రమాలు బట్టబయలు

### - పోలీసుల చోరువుతో సద్దుమదిగిన గొడవ

**సూర్య, ముస్తాబాద్**




ముస్తాబాద్ మండలంలోని చిప్పలపెల్లి గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారులకు వెల్లువించే క్రమంలో ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ ప్రారంభమై పెద్దదిగా మారడంతో,సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరి గొడవను సద్దు మదగించడంతో యధావిధిగా గ్రామసభ కొనసాగింది.గ్రామంలోని వీధి దీపాల సమస్య,మురుగునిటీ నిల్వ,త్రాగునిటీ కొరత వంటి సమస్యలను ప్రజలు అధికారులు,నూతన పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు.గ్రామపంచాయతీకి కేటాయించబడిన స్థలాలు అక్రమణానికి గురి అయ్యాయని ఒక వ్యక్తి ప్రభుత్వ అధికారులు,నూతన పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా వారు గ్రామసభలో ప్రజల సమక్షంలో విచారించి అక్రమణానికి గురైన స్థలాలను తిరిగి గ్రామ పంచాయతీ ఆధీనంలోకి చేసుకొని గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాలని తీర్మానం చేశారు.

## హరిత సేన చాలెంజ్‌లో... మొక్క నాటిన విద్యార్థి ముదం నవదీప్

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో బోయినపల్లి మండలం తడగొండ లోనీ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్నూరు కాపు సంఘం ఆవరణలో మొక్క నాటిన ముదం కమలాకర్ కళా, పెద్ద కుమారుడు ముదం నవదీప్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ ప్రేమికులు జోగినిపల్లి సంతోష్ కుమార్ భావితరాల భవిష్యత్తు కోసం చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మా కుమారిని జన్మదినం సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలిని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వార్డ్ సభ్యులు బుర్ర రాజు, రమ,పొన్నం తిరుపతి, కట్ట లింగయ్య, చేపూరి మహిపాల్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల కేంద్రం అరైవ్ అలైవ్ కార్యక్రమం

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రజలకు అరైవ్ అలైవ్" రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రం ఎస్సై వేముల లక్ష్మణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు నిర్వహించిన అరైవ్ అలైవ్ ప్రపంచంలో రోడ్డు ప్రమాదాలు హెల్మెట్ ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నిద్రావస్థలో నీటిపారుదల శాఖ...

### - సంబంధిత అధికారులు నోటీసులకే పరిమితం..

**సూర్య, ముస్తాబాద్**




మండలంలో ప్రభుత్వ స్థలాలు, చెరువులు,కుంటల కబ్జాలు ఆగడం లేదు. అక్రమార్కులు ఎఫ్.టీ.ఎల్,బఫర్ జోన్, పరంపొగులలో ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు బలంగానే వినుపిస్తునాయి.వీటిని అడ్డుకోవాల్సిన అధికారులు వారికే వంతపాడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. చెరువును, కుంటాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినా అడిగే వాళ్లు లేకుండా పోయారు. ఎవరైనా స్థానికులు ఫిర్యాదులు చేస్తే అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటు వెళ్లిపోతున్నారు. వారంలో మళ్లీ యథాతథంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు ఇలాంటి అక్రమ నిర్మాణాలపై స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి, వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల విధులు నిబంధనలకు లోబడి నిర్వర్తించాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎన్నికల విధులు నిబంధనలకు లోబడి నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా ఐడీఓసి మీటింగ్ హాల్ లో నిర్వహించిన మున్సిపల్ ఆర్వోలు, ఏఆర?లకు నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఆర్వో, ఏఆర్వో లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత ఆర్వో, ఏఆర్వో పైన ఉందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి



సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహణ, చైర్మన్, వైస్ చైర్మన్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్వో, ఏఆర్వోల కార్యాచరణ, విధులు, బాధ్యతలు తీసుకోవలిసిన జాగ్రత్త లను పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ వివరించారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయం చేసుకొని అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మాస్టర్ ట్రైనర్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని సందర్శించిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బిఎస్సి విభాగ విద్యార్థినులు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా గురువారం రోజున పొలాసలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా సుమారు 35 మంది విద్యార్థినులు పరిశోధనా కేంద్రంలోని వివిధ విభాగాలను ప్రయోగాత్మక సాగు క్షేత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పర్యటనలో పరిశోధనా కేంద్రంలోని శాస్త్రవేత్తలు విద్యార్థినులకు నూతన వంగడాల సృష్టి, తెగుళ్ల నివారణా పద్ధతులు, భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయన శాస్త్ర పాఠ్యాంశాలకు వ్యవసాయ రంగానికి ఉన్న సంబంధాన్ని విద్యార్థినులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బాటనీ, జూవాలజీ, కెమిస్ట్రీ విభాగాల అధ్యాపకులు విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు.విద్యార్థినుల జిజ్ఞాసను, అధ్యాపకుల చొరవను కళాశాల ఇన్-చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రయ్య ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా, ఇలాంటి పరిశోధనా సంస్థలను సందర్శించడం వల్ల వారిలో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సుజాత, జి. నీరజ, డాక్టర్ వాసవి పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన తెలంగాణ స్టేట్ కమిషనర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ టీం

**- టి జి ఎస్ సి పి సి ఆర్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి**

**సూర్య మల్యాల**



తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ టీం హైదరాబాద్ వారు మల్యాల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.ఇందులో భాగంగా టిజిఎస్‌సిపిసిఆర్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి వారి బృందం వచన్ కుమార్,అపర్ణ,ప్రేమలత అగర్వాల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాల పరిసరాల పరిశుభ్రత పరిశీలించడం జరిగింది అనంతరం విద్యార్థులతో ఇంటరాక్ట్ కావడం జరిగింది విద్యార్థులకు చైల్డ్ రైట్స్ మరియు వారు అందించే సేవల గురించి వివరంగా విద్యార్థులకు చెప్పి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను ప్రశ్నించారు.వాళ్లకు కెరీర్ గైడెన్స్ ఇస్తూ నెక్స్ట్ పదవ తరగతి తర్వాత వాళ్ళ యొక్క ఫ్యూచర్ గోల్స్ నెరవేర్చుకునేలా కష్టపడాలని విద్యార్థులను మోటివేట్ చేశారు. బాలల రక్షణ హక్కుల గురించి, పోక్సో ఆక్ట్ గురించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వివరిస్తూ పాఠశాల వాతావరణం బాగుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరియాల్ ఆఫీసర్ మహేష్, మండల విద్యాధికారి ఎన్ జయసింహారావు, తహశీల్దార్ వసంత, డిస్టిక్ చైల్డ్ వెల్ఫేర్



ఆఫీసర్ హరీష్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



ఇదే రోజు 2024న అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని ఎడ్ల అంగడిలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక అధ్యక్షులు చిట్ల గంగాధర్ భారత్ సురక్ష సమితి ప్రధాన కార్యదర్శి కార్యదర్శి న్యాయవాది అక్కినపల్లి కాశీనాథములు మాట్లాడుతూ దాదాపు 500 సంవత్సరాల తరువాత అనేకమంది యువకుల ప్రాణ త్యాగాల ఫలితంగా అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించుకోవటం జరిగిందని ప్రధానంగా అద్వానీ శ్రీరామ జన్మభూమి రథయాత్ర, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువుల కల సాకారం అయ్యిందని కొనియాడారు. విదేశీయుల దాడుల వల్ల దేశంలో వేలాది దేవాలయాలు ధ్వంసం చేయబడ్డాయని ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయని దేవాలయాల రక్షణకు ధర్మరక్షణకు హిందువులు సంఘటితం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరొకసారి అవకాశం కల్పించి రామరాజ్య స్థాపనకు అవకాశం కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు జాబితాపూర్ వెంకట్రావు, నర్సింగారావ్లు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, కొండపల్లి నర్సింగరావ్లు, చిరంజీవి, ఆనంద రావు, పైడిపల్లి రాఘవరావు, ఎన్ వెంకటేశ్వరరావు, బా.సు.స కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, సమరసత వేదిక పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్, విహెచ్పి కోశాధికారి మామిడాల రాములు, న్యాయవాది అనుమల భుజంగం, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్త కొండ బాలన్లు, ఆర్.ఎస్.ఎస్ వీరన్న,మాడంపల్లి గంగాధర్, కొక్కుల ఆంజనేయులు, నరేందర్ రాజు, గొల్లపెల్లి సత్యనారాయణ గౌడ్, రంజిత్ అయ్యగారి బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగుతున్న న్యాయవాదుల క్రీడా పోటీలు

**సూర్య జగిత్యాల**



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రెండు రోజుల నుండి జరుగుతున్న పోటీలు జనవరి 25వ తేదీ వరకు కొనసాగుతాయని బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాచ కొండ శ్రీరాములు, అందే మారుతి, క్రీడా కార్యదర్శి కంచి సురేష్‌లు తెలిపారు. రెండవ రోజు క్యారమ్స్, చెస్ పోటీలలో న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. 24వ తేదీన క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు ఆసక్తి కలిగిన న్యాయవాదులు పోటీలలో పాల్గొనాలని వారు కోరారు. పోటీలలో సీనియర్ న్యాయవాదులు చంద్రమోహన్, పారిపల్లి లక్ష్మీనారాయణ, మదన్మోహన్, సంజీవరెడ్డి, భూమి రమణ, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## టిఎస్టియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి

**సూర్య - కథలాపూర్**



టిఎస్టియు జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జిల్లా విద్యాధికారి రాము ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. విద్యాపరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజరెడ్డి, జిల్లా శాఖ అధ్యక్షకార్యదర్శులు మామిడి పెల్లి శ్రీనివాస్ రెడ్డి,కొమురయ్య, రాష్ట్ర భాద్యులు అల్లె పరమేశ్వర్, సురేందర్, లచ్చయ్య, దేవదాస్, రవి, సాయి కుమార్, చంద్ర శేఖర్, సురేందర్ రెడ్డి, సాయి రెడ్డి, విష్ణు, మహేందర్ రావు, రాజేశం, సతీష్,చిరంజీవి, దుర్గ ప్రసాద్, మహేందర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా గడ్డం జీవన్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొల్లిశెట్టి గంగారెడ్డి అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈఅవకాశాన్ని కల్పించిన ఫోరం అధ్యక్షుడు,తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ప్రధానమే

**సూర్య రాయికల్**



మండలం రామాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు 'రామాజీపేట దుబాయ్ వారధి సంఘం' సభ్యులు విద్యార్థుల క్రీడల నిమిత్తం ఆర్థిక సాయాన్ని పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు.ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులు మాట్లాడుతూ చిన్న వయసు నుండే విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,ఆటలు ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్తాయని,ఆటలు విద్యార్థులలో పోటీ తత్వంతో పాటు క్రీడా స్ఫూర్తిని కలిగిస్తాయని,మంచి క్రీడాకారులుగా తయారవుతారని తెలిపారు.దుబాయ్ వారధి సంఘంతో పాటు మనగ్రామంలో మన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మన వంతు చేయూతను అందించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, మాజీ సర్పంచ్ వాసరి రవి, దుబాయి వారధి సంఘం సభ్యులు వట్టిమల్ల శ్రీనివాస్ (దుబాయ్ శ్రీను),బట్టునరసయ్య, బేతి వంశీ రెడ్డి,గ్రామ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## - పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్




**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మద్యం సేవించి వాహనలు నడిపే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుం టున్నారు పోలీసులు. తమ ప్రాణా లకే కాకుండా, రోడ్డుపై వెళ్లే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం. ఈ ప్రమాదకర మైన అలవాటును కట్టడి చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మ రం చేస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కఠిన శిక్షలు విధిస్తున్నారు.పెద్దపల్లి ట్రాఫి క్ సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీచేపట్టుగా కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల అజయ్, చందపల్లికి చెందిన పర్శ తిరుపతి, చిన్నకల్వలకు చెందిన మెరుగు సతీష్, ఖిలవనపర్తికి చెందిన తలారి రాహుల్ అను నలుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు పట్టుపడ్డారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరచగా పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల వారికి 500 రూపాయల జరిమానా తో పాటు రెండు రోజులు ట్రాఫిక్ విధులు నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. గురువారం రోజున వారు పట్ట ణంలోని పలుకూడళ్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులను నిర్వర్తించారు.

**- అవగాహన కార్యక్రమాలు:**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి భారీ జరిమానాలతో పాటు, కోర్టులు జైలు శిక్షలను కూడా విధిస్తున్నాయి. తొలిసారి పట్టుబడితే జరిమానా, రిపీట్ చేస్తే జైలు శిక్షతో పాటు లైసెన్స్ రద్దు వంటి చర్యలు తీసుకుంటు న్నారు. శిక్షలతో పాటు, మద్యం సేవించి వాహనం నడ పడం వల్ల కలిగే తీవ్ర పరిణా మాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి పోలీ సులు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని కళాశాలల్లో, ఇతర సంస్థల్లో అవగాహన సద స్సులు నిర్వహిస్తున్నారు. గురు వారం పట్టణంలోని వెంకటేశ్వర షాపింగ్ మాల్ లో ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ యాజమాన్యం, సిబ్బందికి రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించవద్దని, సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.




# కలెక్టర్ ఆదేశాలు... విద్యుత్ అధికారుల పర్యటన

## - లద్నాపూర్ ఆర్&ఆర్ కాలనీలో విద్యుత్ సమస్యలు తీర్చడానికి
## - రెండు రోజుల్లో ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఆదేశాలు



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల లద్నాపూర్ ఆర్ & ఆర్ కాలనీ (లక్ష్మీ నగర్) ప్లాట్లలో గురువారం ఎన్పిడిసిఎల్ విద్యుత్ అధికారులు పర్యటించారు. ఇటీవల జరిగిన సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నా పూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కలిసి ఈ ప్లాట్ల అభివృద్ధి పై కలెక్టర్ కోయ శ్రీహర్ష కు విన్నవించారు. దీంతో ఇటీవల జిల్లా కలెక్టర్ కాలనీలో పర్యటించి, ఈ నెల 21న బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులతో కలిసి లక్ష్మీ నగర్ అభివృద్ధిపై కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుదీకరణ, డ్రైనేజీ, సిసి రోడ్ల, తాగునీటి సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగర్‌లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని విన్నవించగా మంథని డివిజన్ డీఈ వేగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకటనారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డిలు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్య టించారు. సింగరేణి ఇచ్చిన 650 ఇంటి స్థలాల్లో విద్యుత్ లేదని నిర్ణయించారు. విద్యుత్ స్తంబాలు వేయాలని, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడానికి ఎస్టిమేషన్లు చేయాలని నిర్ణయిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, లైన్‌మెన్ బంగారు శివకు మార్, వార్డు సభ్యుడు పుణ్ణం మణితేజ, సూత్రం శ్రీధర్, తాటి కొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరం గుల యాదగిరి, బొగే సతీష్, తన్నీరు ప్రదీప్, రామ్మిళ్ళ కుమార్, నామిని మల్లయ్య, బండారి లక్ష్మి, బండారి రామక్క, బొజ్జపల్లి శ్రీసాయితో పాటు కాలనీకి చెందిన స్థానికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో టిఆర్పి పార్టీ సత్తా చాటుతాం

## - టిఆర్‌పి సీనియర్ నాయకుడు గుండవేణ స్వామి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగ నున్న తరుణంలో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు,కార్పొరేషన్లలో తెలంగాణ రాజ్యా ధికార పార్టీ సత్తా చాటుతామని సీనియర్ నాయ కులు గుండవేణ స్వామి ప్రకటించారు.జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా మంథని, పెద్ద పల్లి,సుల్తానాబాద్ మున్సిపాలిటీలలోని అన్ని కార్పొరేటర్ మరియు కౌన్సిలర్ స్థానాలకు గెలుపు గుర్రాలకే పార్టీ బి-ఫారాలు అందజేస్తుందని, నిబద్ధత కలిగిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.గురువారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ విద్యావంతులు, ఉద్యమకారులు, యువత, మేధా వులు ఈ ఎన్ని కల్లో పోటీకి ముందుకు రావాలని పిలుపుని చ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి అధికారం లోకి వచ్చాక ప్రజలను,ముఖ్యంగా బీసీలను మోసం చేశాయని విమర్శించారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ నటిస్తోందని,కేంద్రంలో ఉన్న బీజేపీ సైతం రిజర్వేషన్ల అంశంలో బీసీలను వంచిస్తోందని మండిపడ్డారు.ప్రజలను మోసం చేస్తున్న ఈ అగ్రకుల పార్టీలకు బుద్ధి చెప్పాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వారిని ఓడిం చాలని ఆయ న కోరారు.




కత్తెర గుర్తు పై పోటీ చేసే టిఆర్‌పి అభ్యర్థులను భారీ మెజారి టీతో గెలిపించడం ద్వారానే బీసీ, ఎస్సీ,ఎస్టీ పేద వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమ వుతుందని స్వామి పేర్కొన్నారు.బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ,రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీని అధికా రంలోకి తీసుకురావడంలో జిల్లా ప్రజలు కీలక పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో ప్రోగ్రా మ్మింగ్ ఎస్సెన్సియల్ ఇన్ పైథాన్ అను అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్ షాప్‌ను ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్ రత్న ప్రియా మాట్లాడుతూ కళాశాలలో ప్రోగ్రామ్మింగ్ ఎస్సెన్సియల్ ఇన్ పైథాన్‌కి సం బంధించి అత్యాధునిక ప్రయోగశాలలు కల్పించబడ్డాయని సంతృప్తిని వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళా శాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటు వంటి వర్క్ షాప్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీ సర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, వంశి, రమ్య, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ర్యాకల్ దేవ్‌పల్లిలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు

## - విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**సూర్య ఎలిగేడు**




ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో గురువారం ప్రజాబాట కార్యక్రమాన్ని విద్యుత్ అధికారులు నిర్వహించారు.గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు,వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ కాల్ చేయడం ద్వారా వెంటనే పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి-సంపత్, ఉపసర్పంచ్ బోడిగి శివకృష్ణ గౌడ్, ఎల్ వార్డ్ సభ్యులు ఎం.భాస్కర్, ఏఎల్ఎం లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి డాక్టర్ హరిబాబు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలిగా తలారి స్వప్న సాగర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచ్‌ల సంఘం అధ్య క్షురాలిగా అందుగులపల్లి ఉప సర్పంచ్ తలారి స్వప్న సాగర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్య కులు లావుడ్య రాములు నాయక్ నియామకపు పత్రం అందజేశారు. ఉప సర్పంచ్ ల సమస్యల కోసం కృషి చేస్తానని, తన నియామకానికి సహ కరించిన రాష్ట్ర అధ్యక్షులు, ఉప సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మైనింగ్ ఏడికి వినతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



గత 3 సంవత్సరాల క్రితం మండ లంలోని కొత్తపల్లి గ్రామంలోని ఊర చెరువులో తీసిన మట్టికి కాంట్రాక్టర్ చెల్లించిన పెనాల్టీ డబ్బులలో 30 శాతం గ్రామ పంచాయతీ కి చెల్లించాలని మైనింగ్ ఏడి శ్రీనివాస్ కు గురువారం వార్డు సభ్యులు, యువకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి పెనాల్టీ డబ్బులు పంచాయతీ అభివృద్ధికి కేటాయిం చాలని కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని కావున ఆ డబ్బులు వెంటనే గ్రామ పంచాయతీ కి జమ చెయ్యాలని వినతి పత్రంలో కోరారు. వారిలో వార్డు సభ్యులు మెట్టు రాజేందర్, పేర్క రాజేందర్, యువకులు బాలసాని క్రాంతి లెనిన్, పేర్క టీంకు, ఈరవేని రాజేందర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే

# చొప్పదండి అభివృద్ధి కుంటుపడింది

### - చొప్పదండి మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా - డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి - మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి కుంటుపడిందని కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చొప్పదండి పట్టణం అన్ని రంగాలలో వెనకబాటుకు గురైందని మేజర్ గ్రామ పంచాయతీ నుండి గత పాలకులు మున్సిపాలిటీగా మార్చిన అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో చొప్పదండి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న ఏకైక మున్సిపాలిటి చొప్పదండి పట్టణాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి మాటల వరకే పరిమితం చేసిన నాయకులు మళ్ళీ ఎన్నికల ముందు హడావుడి చేయడం చూస్తుంటే వాళ్ల దీనస్థితికి నవ్వాలో



ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రితో పాటు సెంట్రల్ లైటింగ్ పనులకు అప్పటి నాయకులు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నిధుల విడుదల విషయంలో శ్రద్ధ చూపెట్టలేదని, కానీ కమీషన్ల కోసం ఆదరా బాదరగా పనులు ప్రారంభించి ఇప్పుడు ఆయనే నిరసన ర్యాలీ చేయడం చూస్తుంటే ఆయనకి పట్టణంపై ఆయనకున్న అవగాహన ఏపాటిదో కనిపిస్తుందన్నారు. చొప్పదండి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే క్రమంలో సెంట్రల్ లైటింగ్, ఆసుపత్రి పనులలో వేగం పెంచి 90 శాతం పూర్తి చేసుకోవడమే కాకుండా తొందరలోనే పూర్తి చేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గట్టి పట్టుదలతో ఉన్నారన్నారు. ప్రతి వార్డ్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, హైమాస్ లైట్లు, కుల సంఘాల భవనాలకు నిధులు అందించిన ఘనత సత్యంకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిపల్లి సత్యం నాయకత్వంలో చొప్పదండి పట్టణానికి 110 ఇందిరమ్మ ఇండ్లు, స్థలం లేని 168 మంది నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, 3500 రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ తదితర పనులను ఓర్వలేక, గత పది సంవత్సరాల్లో ఎక్కడా సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకోని మీకు ఇప్పుడు ప్రజల వద్దకు వచ్చి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చొప్పదండి పట్టణంలోని 14వ వార్డ్‌లలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, అధికార ప్రతినిధి కొట్టే అశోక్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ ముద్దసాని రంగన్న గుంటి స్వరూప గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్ గన్ను శ్రీనివాసరెడ్డి లింగాల ఆనంద్ మండల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# కరీంనగర్‌లో చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### - మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగర రాజకీయాల్లో వెలిచాల రాజేందర్ రావు వ్యవహార శైలి ప్రమాదకరంగా మారిందని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం కరీంనగర్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెలిచాల రాజేందర్ రావు నగరంలో చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజల మధ్య పని చేయకుండా, డబ్బు బలంతో రాజకీయాల్లో నిలదొక్కుకోవాలని చూస్తున్నారని, అక్రమ కాంట్రాక్టులు, దొంగ బిల్లుల ద్వారా సంపాదించిన డబ్బుతో పదవులు కొనుగోలు చేసే ధోరణి కనిపిస్తోందని మండిపడ్డారు.



కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులను పక్కన పెట్టి, పదేళ్ల పాటు ప్రతిపక్షంలో పనిచేసిన నాయకులను అవమానించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోనే రాజేందర్ రావుపై అసంతృప్తి ఉందని, ఆ పార్టీ సమావేశాల్లోనే ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు.గత 35 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉండి, ప్రజల మధ్య పని చేస్తూ రాజకీయ జీవితాన్ని నిర్మించుకున్నామని సునీల్ రావు తెలిపారు. ఐదు సార్లు ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులమని, ప్రజల మద్దతు, ఆశీర్వాదాలతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కరీంనగర్ నగరం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజల కళ్లకు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించిన ఆయన, తమపై ఒక్క ఆరోపణ చేసినా వంద నిజాలు బయటపెడతామని అన్నారు. ప్రజలను మభ్యపెట్టే చిల్లర రాజకీయాలు రాజనీతి కాదని, ప్రజల సమస్యలపై అవగాహన లేని వారు రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో 42వ డివిజన్ బీజేపీ నాయకులు ఉపేందర్, కన్నం శ్రీనివాస్, వెంకట్ రావు, పండుగ నాగరాజు, ప్రభాకర్, ఉయ్యాల శ్రీనివాస్‌తో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# వివేకానంద కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నేడు కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వారి సౌజన్యంతో అరైవ్ అలైవ్ - 2026 పేరిట రోడ్డు భద్రత అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ భద్రతతో ప్రయాణంలో గమ్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి హెల్మెట్ ధరించి భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. జీవితం ఎంతో విలువైనదని మీ తల్లిదండ్రులు కన్న కలలను, మీ యొక్క ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు చేరాలు శ్రీనివాస రావు మాట్లాడుతూ జీవితం యొక్క విలువ తెలుసుకొని రోడ్డు భద్రత నిబంధనల పట్ల సమాజాన్ని చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి.సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, ఎ.ఒ.బి. శ్రావణ్ కుమార్, బి.రామేశ్వర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




---

## సిర్సపల్లిలో బైక్ చోరీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఎడవెల్లి సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి ఇంటి ముందు నిలిపిన మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. రాత్రి పార్కు చేసిన బైకు తెల్లవారి చూసేసరికి లేకపోవడంతో ఆశ్చర్యపోయానని, చుట్టుపక్కల వెతికిన లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

---

## పెన్షనర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

### - టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్

**సూర్య కరీంనగర్**





తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షుడు కట్టా నాగ భూషణాచారి మాట్లాడుతూ మార్చి 2024 నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటివరకు చెల్లించకపోవడం పట్ల తమ ఆవేదనను వ్యక్తం చేసినారు తమకు సకాలంలో అందవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరీకానందున కొంతమంది పెన్షనర్లు కోర్టుకు వెళ్లి అనుమతి పొందినప్పటికీ పైరవీలకు ప్రాధాన్యత ఇవ్వడం మూలంగా తాము రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేమన్నా మనోవేదనతో కొంతమంది పెన్షనర్స్ మరణానికి దారి తీయడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించి వారు మనోవేదనకు గురికాకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని డిమాండ్ చేసినారు అదేవిధంగా నూతన పి ఆర్ సి ని ప్రకటించి జూలై 2023 నుండి అమలు చేయాలని పెండింగ్ లోనున్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు

## శ్రీ షిరిడి సాయి భక్త భజనతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం

**సూర్య కరీంనగర్**



రాగంపేట ఆర్య వైశ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ గారి శ్రీమద్రామాయణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా ఆరో రోజు ప్రవచనానంతరం శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి (కరీంనగర్) మరియు షిరిడి సాయి భజన మండలి (చొప్పదండి) సంయుక్తంగా భజన కార్యక్రమం నిర్వహించారు.మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు దాదాపు 50 మంది భక్తులు పాల్గొని సమస్త దేవత కీర్తనలతో 985వ భజన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమాన్ని భజన మండలి గౌరవ అధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నలుమాచు రాధా-మనోహర్ దంపతులు భజన మండలి సభ్యులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అడ్వాన్స్డ్ ఏఐ వర్క్‌షాప్ రెండో రోజు విజయవంతం

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో IQAC ఆధ్వర్యంలో, వన్ హబ్ గ్లోబల్ సహకారంతో నిర్వహిస్తున్న "అడ్వాన్స్డ్ ఏఐ వర్క్‌షాప్" రెండో రోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వివిధ విభాగాల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా శిక్షణ పొందారు.ట్రైనర్లు మహమ్మద్ అబ్దుల్ హమీద్, మహమ్మద్ హకీముద్దీన్ బోధనలో ఏఐ వినియోగం, ఆధునిక ఏఐ టూల్స్, పాఠ్య ప్రణాళిక, మూల్యాంకనంలో ఏఐ పాత్రపై అవగాహన కల్పించారు. అధ్యాపకుల సందేహాలకు ప్రత్యక్ష చర్చల ద్వారా సమాధానాలు ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి అధ్యక్షత వహించగా, IQAC కో-ఆర్డినేటర్ డా. ఎం. కల్పన కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ వర్క్‌షాప్ బోధనా నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగపడిందని అధ్యాపకులు తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గురువారం శ్రమదానం నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు ప్రధాన వీధులను చీపుర్లతో ఊడ్చి చెత్త చెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగూటి కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ గణేష్, డాక్టర్ రాజేంద్రం, డాక్టర్ మాధవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి. రవి ప్రకాష్ రావు, ప్రశాంత్, సాయి కుమార్, అరుణ్ రాజ్, వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదిలో నూరు శాతం ఫలితాలు టార్గెట్

**- ప్రత్యేక తరగతుల నిర్వహణలో అలసత్వం చేయొద్దు - ప్రత్యేక అధికారులు స్కూళ్ల సందర్శనపై దృష్టి పెట్టాలి**
**- విద్యాశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని, ప్రత్యేక తరగతుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల సన్నాహక సమావేశం విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులు, కేజీబీవీ, మోడల్, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఈ సమావేశానికి హాజరయ్యారు.





ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ఏ విద్యార్థికీ సెలవు ఇవ్వరాదని ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, మోడల్ స్కూల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి పదవ తరగతి పాస్ అవ్వడమే లక్ష్యంగా సమిష్టి కృషి చేయాలని తెలిపారు. చదువులో వెనుకబడిన పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఆ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణలో అలసత్వం వహించినా, ప్రత్యేక అధికారులు పాఠశాల సందర్శనలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్నేహిత ఫిర్యాదుల పెట్టెల తాళాలు మహిళా పోలీసులకు అప్పగించాలని ఆదేశించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల అవసరాలకు నివేదిక సమర్పించాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఇంకా సిలబస్ పూర్తికాని పాఠశాలలు ఉంటే వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల సన్నద్ధత ప్లానింగ్‌లో ఉన్న అంశాలను ఆయా పాఠశాలలు అమలు చేస్తున్నదీ లేనిదీ ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిసిఇబి కార్యదర్శి భగవంతయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యా సంస్థల ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**




పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ ఇనుగంటి ప్రసూన ప్రసాద రావు జన్మదినాన్ని పురస్కరించుకుని జనవరి 22, 2026 గురువారం మధ్యాహ్న సమయంలో కరీంనగర్ మార్కెట్ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో 300 మందికి "మీల్స్ ఆన్ వీల్స్" అనే మానవతా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇనుగంటి ప్రసూన ప్రసాదరావు జన్మదినోత్సవం సందర్భంగా "మీల్స్ ఆన్ వీల్స్" అనే మానవతా సేవా కార్యక్రమంలో పేదల ఆకలి నివారణ కార్యక్రమంలో భాగంగా, పేదలు, రోజువారీ వేతన కార్మికులు, వృద్ధులు, నిరాశ్రయులకు తాజాగా వండిన పోషకమైన భోజనాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు వేదిక వద్దకు ఆహారాన్ని ప్రేమతో స్వీకరించారు. "మేము సేవ చేస్తాము" అనే నినాదాన్ని ప్రతిబింబిస్తూ గౌరవంగా పారమిత డైరెక్టర్లు స్వయంగా ప్రేమ, కరుణతో వారికి వడ్డించారు. ఈ కార్యక్రమలో పారమిత పాఠశాలల డైరెక్టర్స్ ప్రసూన ప్రసాదరావు, అనుకర్ రావు లయన్ క్లబ్ నిర్వాహకులు పెద్ది విద్యాసాగర్ చైర్మన్ బోడ్ల రవీందర్, ముక్కా శరత్ కృష్ణ వీజీఖీ అధ్యక్షుడు, లయన్ మ్యాడం శివకాంత్ావీజీఖీ చీఫ్ కో-ఆర్డినేటర్, లయన్ బట్టు వినోద్ వీజీఖీ ఫైనాన్స్ కో-ఆర్డినేటర్ పారమిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్లో మేము సైతం యువసేన ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో గవర్నమెంట్ స్కూల్లో చదువు కునే పిల్లలకి వారి యొక్క అవసరాల నిమిత్తం పానుగంటి కనిష్క పుట్టినరోజు సందర్భంగా పిల్లలకి ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్సిల్స్ పౌచులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు, జిల్లా సంఘం అధ్యక్షులు చకిలం స్వప్న శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## కోతులను తరిమి కొట్టడం కోసం గ్రామస్తుల విన్నుత్నా ఆలోచన

**సూర్య గంగాధర**



ప్రతి నిత్యం కోతుల బెడధతో సమవుతున్న గ్రామస్తులు ఓ విన్నుత్నా ఆలోచనతో కోతులను తరిమికొడుతున్నారు. వివరాల ప్రకారం గంగాధర మండలం ఆచంపెల్లి గ్రామంలో గ్రామస్తులు చింపాంజీ దుస్తులు ఆన్లైన్లో ఆర్డర్ చేసి తెప్పించుకొని వాటిని ధరించి కోతులు ఉన్నచోటుకు వెళ్లి ఉండడంతో కోతులు పరుగు తీస్తున్నాయి. ఇది గ్రామంలో విన్నుత్నా ఆలోచన రావడం కొంత ఉపశమానం కలుగుతుంటూ ప్రత్యేకంగా కోతుల బెడద తగ్గే అవకాశం ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఆలోచనలు అన్ని గ్రామాలు అనుసరిస్తాయో వేచి చూడాలి.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించి, పలు సూచనలు చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మార్కెట్ రోడ్డు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు దేవాలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని బ్రహ్మాండంగా అద్భుతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. క్యూ లైన్ కోసం బారికేడ్లు ఏర్పాటు చేసుకుంటూ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నూతనంగా ఫుట్ పాత్‌ను నిర్మిస్తున్నామని అన్ని పనులు శుక్రవారం ఉదయం వరకు పూర్తవుతాయని పేర్కొన్నారు. సుడా చైర్మన్ వెంట ఆలయ ఈవో సుధాకర్, చకిలం గంగాధర్, నాయకులు దన్నాసింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, చింతల కిషన్, జొన్నల రమేష్, గుడిపాటి రమణా రెడ్డి, దాసరి నరసింహారెడ్డి, రాజా గౌడ్, లక్కిరెడ్డి కిరణ్ తదితరులు ఉన్నారు.

## 42వ డివిజన్ కాంగ్రెస్ టికెట్ కోసం నారాజు రాకేష్ చారి దరఖాస్తు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగర కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ నారాజు రాకేష్ చారి బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్‌కి దరఖాస్తు ఫారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ చారి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నిరుద్యోగ విద్యార్థి నాయకుడిగా పరోక్ష రాజకీయాలకు అంకితమై పనిచేశానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి డివిజన్ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో 42వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కోరుతున్నానని తెలిపారు. మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గార్ల ముఖ్య అనుచరుడిగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, గత దశాబ్దాలుగా 42వ డివిజన్ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్‌గా పోటీ చేసి డివిజన్ అభివృద్ధికి అంకితంగా పని చేస్తానని రాకేష్ చారి వెల్లడించారు.

## కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని, మేయర్ పీఠం కాంగ్రెస్‌దేనని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం కొత్తపల్లిలోని తన కార్యాలయంలో 28వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ నాయక్ నేతృత్వంలో 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రజలు ఎన్నికల్లో ఘోరంగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని, కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అభివృద్ధిని విస్మరించిందని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా నగర అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయక్, పులి రమేష్, పులి అనిల్, బోయిని దేవరాజు, గుండేటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లేక్ అవుట్ పోస్ట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ లేక్ పోలీస్ అవుట్ పోస్ట్ ఆధ్వర్యంలో మానేరు రివర్ ఫ్రంట్ పరిధిలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాకర్లు, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. అనంతరం రోడ్డు నిబంధనలు పాటిస్తామని విద్యార్థులు, వాకర్లతో అధికారులు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో లేక్ అవుట్ పోస్ట్ ఆర్ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేడు వసంత పంచమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద శ్రీ ఆంజనేయ స్వామి సరస్వతి సహిత దేవాలయంలో ఈనెల 23వ తేది శుక్రవారం వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటి చైర్మన్ గందే శ్రీనివాస్, అర్చకులు తిరునగరి తిరుమలేష్ లు తెలిపారు. మాఘ శుక్ల పంచమి రోజున సరస్వతి మాత జన్మదినశీ సందర్భంగా వసంత పంచమి వేడుకలను ఆలయంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో సహస్రనామార్చన హారతి కార్యక్రమాలతో పాటు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరుగుతుందని, భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## తిమ్మాపూర్-మహాత్మానగర్ క్లస్టర్ సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్ఎండీ కాలనీలో తిమ్మాపూర్-మహాత్మానగర్ క్లస్టర్ సీఎం కప్ క్రీడా పోటీలను స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ గురువారం ప్రారంభించారు. రెండు గ్రామ పంచాయతీలకు చెందిన సుమారు 120 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షమీం నాజ్, పీడీ బన్సీలాల్, ఉపాధ్యాయులు పరంకుశం శ్రీనివాస్, ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, జాహీదా బేగం, మురళీకృష్ణ, అరుణాదేవి, సునీతాదేవి, విజయాదేవి, సంపత్, నరోత్తములు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం 23 జనవరి 2026

# సీఎం రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు.

## - జిల్లాలను టచ్ చేస్తే ఊరుకోం - కేటీఆర్ మాస్ వార్నింగ్!

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

తెలంగాణలో జిల్లాల ఉనికిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు.

**- జిల్లాల జోలికొస్తే ఉద్యమమే.**

పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేయాలని చూడటం రేవంత్ రెడ్డి అనాలోచిత చర్య అని కేటీఆర్ విమర్శించారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుగ్లక్ పనులు మానుకోవాలి. జిల్లాలను తొలగించే ప్రయత్నం చేస్తే ప్రజాగ్రహం తప్పదు. ఆ ప్రజా ఉద్యమానికి మేమే స్వయంగా నాయకత్వం వహిస్తాం" అని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని, ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని అయినా చేశారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

**- కార్తీకదీపం సీరియల్ లాగా ఫోన్ టాపింగ్**

ఫోన్ టాపింగ్ అంశంపై ప్రభుత్వం వేసిన సిట్ విచారణపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం టీవీలో వచ్చే 'కార్తీకదీపం' సీరియల్ లాగా సాగదీస్తున్నారని ఎద్దేవా చేశారు.



తాము ఎలాంటి తప్పు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వేసే ఏ విచారణలకూ భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. గూఢచర్యం అనేది ప్రభుత్వ పాలనలో, పోలీసు వ్యవస్థలో ఒక భాగమని, దానితో రాజకీయ నాయకులకు సంబంధం ఉండదని వివరించారు. అప్పటి అధికారులను ఎందుకు ప్రశ్నించడం లేదో విలేకరులే అడగాలని సూచించారు.

**- సిరిసిల్లపై మళ్ళీ గులాబీ జెండా**

రానున్న మున్సిపల్ ఎన్నికలపై కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సిరిసిల్ల మున్సిపాలిటీపై మళ్లీ బీఆర్ఎస్ జెండానే ఎగురుతుందని, ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. కేవలం ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. అంతకుముందు కేటీఆర్ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ ఇన్చార్జిలతో సమావేశమైన ఆయన సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జండా ఎగరవేయడానికి తీసుకోవలసిన చర్యలపై పార్టీ క్యాడర్కు పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో సిరిసిల్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ గెలుచుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, సీనియర్ పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్ తో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేకుర్తి సమ్మక్క-సారక్క జాతరకు పటిష్ట బందోబస్తు

## - కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

### - క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక రేకుర్తిలో (జనవరి 28 నుండి 31 వరకు) అత్యంత వైభవంగా జరగనున్న సమ్మక్క-సారక్క జాతరను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. జాతర జరిగే ప్రాంతాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్?ను పర్యవేక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల రద్దీని నియంత్రించేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర ప్రాంగణంలో నిరంతర నిఘా కోసం ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, భక్తులకు అవసరమైన సహాయం అందించాలన్నారు. జాతర సమయంలో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించి, రాకపోకలను క్రమబదీకరించాలని సూచించారు. భక్తుల దర్శనం సజావుగా సాగేలా ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సీపీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్ ఇన్?స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఇతర పోలీసు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# వసంత పంచమి మహోత్సవ వేడుకలకు

# ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం.

**- చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారం గా మారిన "శ్రీ మహా సరస్వతి" అమ్మవారు.**

**- భక్తుల పాలిట మరో బాసర క్షేత్రంలా మారిన శ్రీ మహాశక్తి ఆలయం.**

**- వసంత పంచమి పూజ వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి దివ్య ఆశీస్సులతో వసంత పంచమి మహోత్సవ పూజా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, రకరకాలపూల అలంకరణతో ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. వసంత పంచమి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో ఉదయం 4 గం.లకు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు అభిషేకం, ఉదయం 7:30 నిమి.లకు శ్రీ మహాసరస్వతి దేవి పూజ, అభిషేకం (ఉత్సవ మూర్తికి), కుంకుమార్చన, విద్యార్థులచే సామూహిక పుస్తక పూజలు జరుగనున్నాయి. జ్ఞానాన్ని ప్రసాదించే వేద మాత, తన చల్లని చూపులతో ఆశీర్వదించే శక్తి స్వరూపిణి, అక్షరానికి ఆదిదేవత, ప్రణవ స్వరూపిణి శ్రీ మహాశక్తి శ్రీ మహా సరస్వతి అమ్మవారు. చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగు బంగారంగా ఇక్కడి "శ్రీ మహా సరస్వతి" అమ్మవారు నిలిచారు. ప్రతి ఏటా వసంత పంచమి రోజున వేలాదిగా తరలివచ్చే భక్తులతో రాకతో మరో బాసర క్షేత్రంలా శ్రీ మహాశక్తి ఆలయం మారింది. ముఖ్యంగా వసంత పంచమి రోజున దేవాలయంలోని శ్రీ మహాశక్తి అమ్మవారిని పూజించిన వారికి, జ్ఞానం, వివేకం, వాక్చాతుర్యం, సృజనాత్మక శక్తి ,మేదో సామర్థ్యం పెరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.. అందుకే ఇక్కడి చిన్నారుల అక్షరాభ్యాసానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ప్రతి ఏటా వసంత పంచమి సందర్భంగా ఎంతోమంది చిన్నారుల అక్షరాభ్యాసానికి రాష్ట్రం నలుమూల నుండి ఇక్కడి శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు తరలివస్తున్నారు. శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి మహోత్సవ వేడుకల, పూజా కార్యక్రమాల్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ దంపతులు పాల్గొననున్నారు. సమస్త హిందూ బంధువులందరూ వసంత పంచమి పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ నిర్వాహకులు కోరారు.

# బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు

# పకడ్బందీ చర్యలు

**- ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**- సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, ఆర్టీసీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గత రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని రవాణా, పోలీస్, రోడ్లు భవనాలు, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, రోడ్లు భవనాలు, రవాణా అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలపై, ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ కరీంనగర్– జగిత్యాల రోడ్డుకు ఇరు వైపులా ఆరు అడుగుల మేర చదును చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక సైన్ బోర్డులు, లైటింగ్ తదితర ఏర్పాట్లు అవసరం ఉన్నాయని, తాము సూచించిన ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను, అక్కడ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన విధంగా నగరంలో అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, సోలార్ లింకింగ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ మాట్లాడుతూ జాతీయ రహదారి 563లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం, ఆర్టీసీ డిఎం సునంద, ఏసీపీ వెంకటస్వామి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

## - అదనపు కలెక్టర్ బి. ఎస్. లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ లోన గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ



అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలనుద్దేశించి చేసే ప్రగతి సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ఆర్డిఓ ఆర్డీవో,తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధు సుధన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి, ఆర్ డి ఓ రఘువరన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీది ఏమి లేదు

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో బి.ఆర్.ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీది ఏమి లేదని జగిత్యాల జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.రాయికల్ పట్టణం లో పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఉన్న రాయికల్ ను మున్సిపల్ గా మార్చి,25 కోట్లతో ప్రతి వార్డులో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు.రాయికల్ పట్టణంలో జరిగిన ప్రతి పని కేసీఆర్ సీఎం ఉన్నపుడు జరిగిన అభివృద్ధి తప్ప,ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు.రాయికల్ ను మున్సిపల్ గా చేసి మొదటిసారి రాయికల్ మున్సిపల్ లో గులాబీ జెండా ఎగరవేశం, పార్టీ చేసిన అభివృద్ధితో మళ్ళీ రాయికల్ పట్టణంలో గులాబీ జెండా ఎగరేవేస్తామని అన్నారు.రాయకల్ పట్టణంలో బి.ఆర్.ఎస్ హయాంలో నిరు పేదలకు 60 డబల్ బెడ్ రూమ్ లు కేసీఆర్ మంజూరు చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అక్కడి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందన్నారు.అభివృద్ధి కోసం పార్టీ



మారిన ఎమ్మెల్యే రాయకల్ నుండి మైథాపూర్ బ్రిడ్జి,ఇటిక్యాల్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయలేకపోయారు అని ప్రశ్నించారు.కార్యకర్తల కష్టం మీద గెలిచిన నువ్వు సొంత అభివృద్ధి కోసం పార్టీ మారారూ అని అన్నారు.పొలాలు నాటు వేసే సమయం కూడా అయిపోయిందని, ఇంకా రైతు భరోసా కింద డబ్బులు ఎందుకు జమ కాలేదని అని అన్నారు.మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానన్నారు ఎప్పుడు ఇస్తారని,2000 నుంచి 4000 చేస్తా అన్న పెన్షన్లు ఎప్పుడు పెంచుతారు అని ఆమె ప్రశ్నించారు.మిషన్ భగీరథ కింద చెరువుల పూడిక తీసి చెరువులో చాప పిల్లలు వేసి గంగపుత్రుల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత కేసిఆర్ ది అన్నారు.రాయికల్ పట్టణంలో అనువణువులో కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు.రాయికల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి కూడా ఓట్లు అడిగి అర్హత లేదని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పని చేస్తా అన్న ఎమ్మెల్యే,గాంధీ భవానికి ఎందుకు వెళ్లావు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేని మీకు గాంధీభవన్లో ఏం పని అన్నారు.ఎలక్షన్ టైం లో ప్రజల దృష్టి మళ్లించేందుకు మా పార్టీ నాయ కులకు కక్షపూరితంగా నోటీసులు ఇచ్చి,డైవర్షన్ పాలిటిక్స్ రేవంత్ రెడ్డి చేస్తున్నాడు అని అన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారు తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ వాసం రాజేందర్,కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయశ్రీ లింగన్న,మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్,మాజీ కౌన్సిలర్ లు శ్రీరాముల సత్య నారాయణ,మహేష్ గౌడ్,మహేందర్,మాజీ కో ఆప్షన్ వనిత గణేష్,సోహెల్,నాయకులు బాబా,ప్రశాంత్ రావు,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం..

**సూర్య, గొల్లపల్లి:**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లి లో పశుసంవర్ధక శాఖ పశు గణన అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొలకానీ జలందర్ ఉపసర్పంచ్ ఒరగంటి మని సాయి రాం ప్రారంభించారు. వెటరినరీ డాక్టర్స్ డాక్టర్ కాసారపు తిరుపతి గౌడ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అశోక్ గర్భ కోశ వ్యాధులకు చికిత్స చేసి రైతులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులు పశు సంతతి పెంచుకోవడం కోసం పశువులకు గర్భకోశ చికిత్స చేయించుకోవాలనీ, ఎదకు రాని పశువులకు తగిన మందులు వాడాలన్నారు. వెటరినరీ డాక్టర్ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఏదకువస్తాయని పశువైద్య శిబ్బందిచే, గోపాల మిత్రులచే కృత్రిమ గర్భాదారణ చేయించుకుంటే మేలు జాతి రకపు దూడలు జన్మిస్తయని, జన్మించిన దూడలకు 15 రోజుల నుండి నట్టల నివారణ మందును త్రాగించడం వలన దూడలు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమములో పశు వైద్య సిబ్బంది నిశాంత్ నరసయ్య, గోపాల మిత్రులు శ్రీకాంత్, రవీందర్ పాల్గొన్నారు.



# దొంగతనం కేసులో నిందితుల రిమాండ్

## - 50 గ్రాముల గంజాయి, 11 గ్రాముల బంగారం, 160 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం

## - ఏఎస్పీ రుత్విక్ సాయి

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్ గ్రామంలో గత శనివారము రాత్రి జరిగిన దొంగతనంలో నిందితులను పట్టుకొని రిమాండ్ కు పంపినట్టు వేములవాడ ఏఎస్పి రిత్విక్ సాయి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మాట్లాడుతూ శనివారం రాత్రి వట్టెంలకు చెందిన ఎగుర్ల హరిణి, ఫాజుల్ నగర్ కి చెందిన ఏడుమ్యాకల లాస్య శ్రీ, చిన్న లచ్చయ్యల ఇళ్లలో దొంగతనం జరిగిందని, వేములవాడ సాయినగర్, ఇస్లాం నగర్ లో కూడా తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనం జరుగగా పోలీస్ వారు కేసు నమోదు చేసి ఆధారాలు సేకరించి, వేగంగా నిందితులను పట్టుకొని రిమాండ్ కి పంపటం జరిగిందని పేర్కొన్నారు.ఇద్దరు నిందితులు ఆడెపు రవికుమార్ అలియాస్ చోర్ రవి, ఎనుగందుల పవన్ చందు వద్ద నుండి దొంగలించబడిన బంగారం, వెండి వస్తువులను, గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. ఈ కేసులో సిరిసిల్లకి చెందిన వంశీ కృష్ణ పరారీ లో ఉన్నాడనీ అన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన తిరుపతి సతీష్ కానిస్టేబుల్లను ఏఎస్పీ అభినందించారు. ఏఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్ ఎస? వెంకట్రాజం వున్నారు.

# గ్రామ సేవకుని మృతి తీరని లోటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గ్రామ సేవకుడు అంగురి భూమయ్య మృతి తీరని దళిత సంఘ నాయకులు అన్నారు. గురువారం ఉదయం ఆయన ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు అంగురి రమేష్ తండ్రి భూమయ్య మృతి చెందడం పట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం వెళ్లబుచ్చారు. దళిత నాయకులు బోగే సతీష్, బోగే ప్రకాష్, కండె పోశం, ఓరం అనిల్, పంజా అరుణ్, మన్నాల సతీష్, కాటం సత్యం, తదితరులు సంతాపం వెళ్లబుచ్చారు. గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# జంతు గణనను పరిశీలించిన జిల్లా అటవీ శాఖ అధికారి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని అంబారీపేట అటవీ పరిధిలో జరుగుతున్న జంతు గణనను గురు వారం జిల్లా రెంజ్ అధికారి శ్రీనివాస్, మెట్ పల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి పద్మరావ్ లు పరిశీలించారు. అటవీ పరిధిలో ఉన్న రెండు కీలో మీటర్ల దూరంలో ఎలాంటి జంతువులు తిరిగాయని అటవీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కొండ గొర్రెలు, దుప్పిలు, నెమల్లు తిరిగిన ఆనవాళ్లను గుర్తించినట్లు తెలిపారు. 655 కంపార్ట్ మెంట్ లో జరుగుతున్న జంతు గణనను అడిగి తెలుసు కున్నారు. బీట్ అధికారులు సాయి రాం, శ్రావణ్ కుమార్ లు చింతకుం ట, పోతారం అటవీ పరిధిలో జంతు గననను నిర్వహించారు.ఈ సంద ర్భంగా సెక్షన్ అధికారి సయ్యద్ ముస్తాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారాలమ్మ జాతర ప్రాంతాన్ని పరిశీలించిన పెద్దపల్లి డిసిపి బుక్య రామ్ రెడ్డి

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమ్మక్క సారాలమ్మ జాతర ప్రాంతాన్ని, పెద్దపల్లి డిసిపి బుక్య రామ్ రెడ్డి పరిశీలించారు. గురువారం రోజు జాతర నిర్వహణ ఏర్పాట్లను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించిన ఆయన బందోబస్తు, పార్కింగ్ ,సీసీ కెమెరాలు నిర్వహణ తదితరాల గురించి అధికారులకు సూచించారు. జాతర చరిత్రను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై ది కొండ రమేష్ ,జాతర చైర్మన్ కొలిపాక మధునయ్య, వైస్ చైర్మన్ సట్ల సదయ్య, సర్పంచ్ పల్లె కనకయ్య ,ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి ,నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సింగరేణి రిటైర్డ్ అధికారులు పి.ఆర్. పి సాధించారు

## - మార్గదర్శకాలు జారీ చేసిన డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో రిటైర్డ్ అధికారుల పోరాటం ఎట్టకేలకు ఫలించింది. అధికారుల పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పే హక్కు అయిన తమ సొంత హక్కు ను సాధించుకోవడంలో యాజమాన్యం సహకరించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. 2007-08 నుండి 2013-14 వరకు పి.ఆర్.పి పై సుమారు 238 మంది రిటైర్డ్ అధికారుల పోరాట ఫలితం 2000 మంది అధికారులకు లాభం చేకూరుతుంది. 2022 లో తెలంగాణ కోర్ట్ ను ఆశ్రయించగా 02ఫిబ్రవరి2024 న తీర్పు అనుకూలంగా వచ్చిన విసిగిపోయిన రిటైర్డ్ అధికారులు ఫిబ్రవరి-2025 లో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసి ప్రస్తుతం సక్సెస్ అయ్యారు. రూ.63 కోట్లు బకాయిలు చెల్లించడానికి సంస్థ డైరెక్టర్(పా, ఫైనాన్స్) గౌతమ్ పోట్రు మార్గదర్శకాలు జారీ చేశారు. తమ చట్టబద్ధమైన హక్కును హైకోర్టు తీర్పు తో సాధించుకోవడం పట్ల రిటైర్డ్ అధికారులు సంతోషాన్ని వెళ్లబుచ్చుతున్నారు.

**- మరి ఈ ఇప్పటి పి.ఆర్.పి సంగతి ఏమిటి?**

2022-2023, 2023-2024 కు సంబంధించి పి.ఆర్.పి. సంగతి ఏమిటి అనేది ప్రస్తుతం ఆన్ రోల్ లో ఉన్న 2500 అధికారుల మదిలో మెదలుతున్న ప్రశ్న. ఇక ఈ ప్రశ్నకు సమాధానం దొరికినట్టే. ఉద్యోగంలో ఉండగా పి.ఆర్.పి. రాదని ప్రస్తుత అధికారులు నిర్ధారణకు వచ్చారు. రిటైర్డ్ అయిన తర్వాత గత రిటైర్డ్ అధికారులు తెచ్చుకున్న హై కోర్ట్ ఆదేశాలతో బకాయిలు తిరిగి వస్తాయని, ప్రశాంతంగా ఉందామని నిర్ణయించుకున్నారు. ఇక ఈ మధ్య కాలంలో రిటైర్డ్ అయిన అధికారులు మరల కోర్ట్ కి వెళ్ళడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**- 84 లక్షలతో ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం పునరప్రారంభం - రెండు వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు**

**- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**సూర్య వెల్గటూర్**

రైతుల సంక్షేమానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలోని ముక్తేశ్వర ఎత్తిపోతల మోటార్లు,ట్రాన్స్ఫార్మర్స్ ప్రభుత్వ సహకారం రూ.84లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టగా గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం లో మోటార్లు చెడి పోయి,ట్రాన్స్ఫార్మర్స్ కాపార్ వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొగింలించాని,దీంతో లిఫ్ట్ పనిచేయకుండా నిలిచిపోయిందని,ఖరీఫ్ సాగు కు ఇబ్బందులు తలెత్తుతాయని ప్రాంత రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.వెంటనే స్పందించి సంభాధిత ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేయించి మోటర్లు,ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతులు చేపట్టి రైతులకు లిఫ్టును వినియోగంలోకి



తీసుకువచ్చి రెండు వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుస్తున్నామన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి సంబంధిత ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.గోదావరి నది తీరప్రాంతలోని అరెపల్లి,జైన,రాజారాం, తిమ్మాపూర్, రాయపట్నం,ముత్తునూర్ గ్రామాల లిఫ్టులతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లిఫ్ట్ నిర్వహకులు,కాంట్రాక్టర్లు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఇటీవల మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండి, లిఫ్ట్ మోటార్లు, ట్రాన్స్ఫార్మర్స్, విద్యుత్ పరికరాలు కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు.రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి మెదటి ప్రాధాన్యత నిస్తూ ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం,మద్దతు ధర,వంటి వాటిని ప్రవేశపెట్టిందాని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుశనపల్లి లక్ష్మీ-పోచామల్లు,ఇరిగేషన్ డి ఈ ధర్మకుమార్,మండల పార్టీ అధ్యక్షుడు తటిపర్తి శైలందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి,వైఎస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, ఎత్తిపోతల పథకం చైర్మన్ గోళ్ళ రాయలింగు, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదారి రమేష్,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కుస లక్ష్మణ్,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గండ్ర ప్రతాప్ రావు,తహసీల్దార్ శేఖర్,ఎంపిడిఓ కృపాకర్, అనుమల మంజుల,మెరుగు మురళీ గౌడ్,గండ్ర శ్రీకాంత్ రావు,గుండాటి సందీప్ రెడ్డి, మెరుగు నరేష్,సర్పంచ్ లు నల్లా తిరుపతి, జగగీశ్వర్ రెడ్డి, అయిత తిరుపతి,బిడారి భూమయ్య తదితరులు పాల్గోన్నారు.

---

# ఇళ్ల నిర్మాణదారులే టార్గెట్‌గా మోసాలు

**- ఇటుకలు, బేస్‌మెంట్ రాయి పేరుతో దోపిడీ - ఇద్దరి వ్యక్తుల అరెస్ట్,రిమాండ్ కు తరలింపు**

**సూర్య కోనరావుపేట**

ఇళ్లు నిర్మించుకునే నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలే లక్ష్యంగా ఇటుకలు, బేస్?మెంట్ రాయి సరఫరా చేస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వేములవాడ ఏఎస్పీ రుత్విక్?సాయి గురువారం కోనరావుపేట పోలీస్ స్టేషన్?లో జరిగిన మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన శివరాత్రి సదయ్య, పెద్దపల్లి జిల్లా తురకల మద్దికుంట గ్రామానికి చెందిన గాదాసు రాజయ్యలు చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతూ కొత్త ఇళ్ల నిర్మాణాలు చేస్తున్న వారి వివరాలు సేకరించి,




ఇటుకలు--బేస్?మెంట్ రాయి సరఫరా చేస్తామని నమ్మించారు. "బండ్లు వచ్చాయి" అంటూ ముందస్తుగా డబ్బులు తీసుకుని పరారవుతున్నట్లు విచారణలో తేలింది.ఈ మోసాల ద్వారా కోనరావుపేట, చందుర్తి, కథలాపూర్ మండలాల్లో ఐదుగురు బాధితుల నుంచి నగదు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, విశ్వసనీయ సమాచారం ఆధారంగా గురువారం నిజామాబాద్ కమాన్ వద్ద నిందితులను పట్టుకున్నారు.నిందితుల వద్ద నుంచి రూ.14 వేల నగదు, ద్విచక్రవాహనం, రెండు సెల్?ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ రిమాండ్?కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు విశాల్ రాజు, నాగరాజుల గౌడ్ లను ఏఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రశాంత్?రెడ్డి పాల్గొన్నారు.

---

# రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటన విజయవంతం చేయాలి

**- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**

ఈ నెల 24తేదీ న రాయికల్ పట్టణం లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వస్తున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం లో ఏర్పాటు చేయనున్న మంత్రి సభను ప్రజలు నాయకులు విజయవంతం చేయాలన్నారు. పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు మంత్రి చేతుల మీదుగా 11 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.రాయికల్ పట్టణ సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తామని.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణములో 7 కోట్ల 20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమిపూజ స్థలం, సభ ఏర్పాట్ల



పరిశీలన చేసి,సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో రాయికల్ పట్టణం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్లకు 3 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్ లకు చెల్లింపు చేయడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం లో 4 కోట్ల పనులు రాయికల్ పట్టణం లో చేయటం జరిగిందని,82 లక్షలతో నూతన పనులకు అనుమతులు రావడం జరిగింద న్నారు.15 కోట్ల రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు అయ్యాయని,7.20 కోట్ల లో 1 కోటి తో మున్సిపల్ పార్కు అభివృద్ధి చేస్తున్నామని,20 లక్షల తో డివైడర్ పనులు,3.15 కోట్ల తో రోడ్లు డ్రైనేజీ లు పనులు పట్టణం లో జంక్షన్ ల అభివృద్ధి కి 1 కోటి కేటాయింపు చేయటం జరిగిందన్నారు.5 కోట్ల నిధులు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కి 4 చోట్ల పెద్ద డ్రైనేజీలకి కేటాయింపు చేయటం జరిగిందని,15 కోట్ల తో రాయికల్ మున్సిపల్ సమగ్ర అభివృద్ధి చేస్తామ న్నారు.స్మశాన వాటిక అభివృద్ధి కోసం 50 లక్షలు ,1 కోటి రూపా యలతో రాయికల్ రామాజీ పెట్ వీధి దీపాలు కు కేటాయించడం జరిగిందని అన్నారు.నా పై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అగ్రిమెంట్ లేకుండా ఎలాంటి పనులు సాగవని, జగిత్యాల పట్టణంలో వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపట్టినానని,అన్ని తెలిసిన వాళ్ళే పదే పదే విమర్శలు చేస్తే అబద్ధాలు నిజం కావన్నారు.¬ గలిపించిన ప్రజల కోసం అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. ఈ సమావేశం లో నాయకులు మోర హనుమండ్లు, గండ్ర రమాదేవి,అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు .

---

## భీమన్న హుండీ ఆదాయం రూ. 1.92 కోట్లు

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని శ్రీ భీమేశ్వరాలయంలో 12 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు నిర్వహించారు. నగదు రూ. 1,92,95,709, బంగారం, వెండి మిశ్రమ బంగారం 69 గ్రాములు, మిశ్రమ వెండి 05 కిలోల 500 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధి. కారి ఎల్ రమాదేవి వెల్లడించారు. ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్, హోమ్ గార్డ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు. ఆలయ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి వారు హుండీ వెంపకములో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొమురయ్యకు సన్మానం చేసిన జిపి పాలకవర్గం

**సూర్య చందుర్తి**



చందుర్తి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జోగాపూర్ వాస్తవ్యులు మ్యాకల కొమురయ్య ను గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా సర్పంచ్ షహనాజ్ సమీర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని,ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని, ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి పోరాడుతున్నారని కొనియాడారు. ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజానికి వీరు చేస్తున్న సేవలను అందరూ అభినందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో.. సర్పంచ్ షహనాజ్ సమీర్ ,ఉప సర్పంచ్ గంట మల్లేశం ,వార్డ్ సభ్యులు పల్లి ప్రశాంత్. అమరబండ జలెందర్. గ్రామ కార్యదర్శి ఎ. మారుతీ గ్రామస్తులు మరుపాక సతీష్. చింతం శెంకర్. టేకుమల ఎల్లయ్య. మామిడి రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఐ ఈ ఆర్ పి శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలలకు చెందిన దివ్యాంగుల విద్యార్థులు పాఠశాలలో నిర్వహి ంచిన క్రీడలలో పాల్గొని సంతోషించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు శైలజ మాట్లాడుతూ డిసెంబర్ 3 2025 దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగుల మానసిక ఉల్లాసం శారీరక ఆరోగ్యరీత్యా ఈ క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు తండాకు గర్వకారణం

**- ఐఏఎస్‌కు పదోన్నతి పొందిన బాణావత్ వెంకటేశ్వర్లు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం చెరువు తండా గ్రామానికి చెందిన బాణావత్ వెంకటేశ్వర్లు రాష్ట్ర సివిల్ సర్వీస్‌లో విశిష్ట సేవల అనంతరం భారత పరిపాలనా సేవ (IAS)కు పదోన్నతి పొందడం తండా ప్రాంతానికే గర్వకారణంగా మారింది. గ్రామీణ, ఆర్థికంగా పరిమిత నేపథ్యంతో విద్యాభ్యాసం ప్రారంభించిన ఆయన పట్టుదల, క్రమశిక్షణతో గ్రూప్-IV నుంచి గ్రూప్-II, డిప్యూటీ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి (DRO)గా ఎదిగి ఐఏఎస్ స్థాయికి చేరడం యువతకు ప్రేరణగా నిలిచింది.తహసీల్దార్, ఆర్డీవో, డిప్యూటీ కలెక్టర్‌గా సేవలందించిన ఆయన న్యూజాలో డిప్యూటేషన్?తో పాటు ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ఇ=ాగా విధులు నిర్వహిస్తూ ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు. ఈ సేవా ప్రస్థానాన్ని గుర్తించి ఐఏఎస్ పదోన్నతి లభించింది. వెంకటేశ్వర్లు గారి విజయం "గ్రామం అడ్డంకి కాదు - లక్ష్యం ఉంటే గమ్యం సాధ్యం" అనే సందేశాన్ని యువతకు చాటుతోంది.

# శివుడి శాపంతో బ్రహ్మ దేవుడికి ఆలయాలు, పూజలు లేవు

## - శివపురాణ ప్రవచనంలో బ్రహ్మశ్రీ భాస్కర శర్మ అభిభాషణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దేవతలందరికి ఆలయాలున్నాయి కానీ బ్రహ్మదేవుడికి మాత్రం శివుడి శాపం వల్ల ఆలయాలు ఎక్కడ లేవని, అంతేకాకుండా పూజలు సైతం బ్రహ్మ నోచుకోలేదని భాగవత సప్తాహ ప్రవచనకర్త, బ్రాహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం గురువారం 3 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా భాస్కర శర్మ ప్రసంగిస్తూ శివుడు భోళా శంకరుడని, శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని చెబుతూ, శివుడు అభిషేకప్రియుడని, ఏ విధంగా పూజించిన కరుణిస్తాడని తెలిపారు. మాఘమాసం యజ్ఞ స్వరూపమని,



మంగళకరమైనదని వివరించారు. మానవునిలో ఒక్క సత్వ గుణమే ఉంటే సరిపోదని, తమో, రజో, గుణాలు కూడా, ఉండాలని భాస్కర శర్మ వివరించారు. ఈ గుణాలను మంచిగా ఉపయోగిస్తే సద్గుణాలని, చెడుకు ఉపయోగిస్తే దుర్గుణాలు అంటారని తెలిపారు. నారదునిలో ప్రవేశించిన గర్వం గురించి, శక్తి పీఠాలు 18 కాదని 54 అని, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాల గురించి ఎంతో చక్కగా వివరించారు. శివ పురాణంలోని అనేక ఘట్టాలను భక్తుల హృదయాలకు హత్తుకునే విధంగా వివరించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు. అన్న ప్రసాద దాతగా హైదరాబాద్ కు చెందిన గుంట లక్ష్మీనారాయణ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీశ్వర్, కార్యక్రమ నిర్వాహకులు నరేందుల అమర్, ఊటూరి భాస్కర్, ఊటూరి లక్ష్మీనరసింహారావు, ఊటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఊటూరి శ్రీనివాస్, ఊటూరి ప్రసాద్, ఊటూరి మహేష్, ఊటూరి నాగభూషణం, ఊటూరి హరీష్, ఉటూరి కళ్యాణి, జానకి, లక్ష్మి, విజయ, అపర్ణ,లక్ష్మి, శ్రీదేవి, విజయ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు..

# నమ్ముకున్న కార్యకర్తలకు టిక్కెట్లు ఇవ్వండి

## - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వినతి

**సూర్య, హుజురాబాద్**

మొదటి నుండి బిఆర్?స్ పార్టీని నమ్ముకుని పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసే అర్హులైన కార్యకర్తలకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని పలువురు బిఆర్?స్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో బిఆర్?స్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల కుమారస్వామి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ... 2001 నుండి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం తాము పార్టీ జెండాలు మోశామని అన్నారు. ఎవరు గెలిచినా... ఎవరు ఓడిన.. పార్టీ అభివృద్ధి కోసం అధిష్టానం చెప్పిన వారికి పని చేస్తూ వారి గెలుపు కోసం తాము కృషి చేశామని అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పు వల్ల చాలా మంది నష్టపోయారని, ఎంతో మంది పోటీ చేద్దామని అనుకున్న రిజర్వేషన్లు అనుకూలంగా లేకపోవడం వల్ల పోటీకి దూరంగా ఉండాల్సి వస్తుందని



అన్నారు. అయినా కొంత మందిని ఇతరుల వార్డుల్లో పోటీ చేయడానికి పంపిస్తున్నారని అన్నారు. పార్టీ అధిష్టానం పార్టీ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయాలు తాము స్వాగతిస్తాము కానీ ఎవరు నిల్చుంటున్నారు... ఎవరు మద్దతు ఇవ్వాలనే విషయాన్ని కార్యకర్తల దృష్టికి తీసుకువెళ్లకపోవడం, వారి ఆలోచనలను పరిగణలోకి తీసుకుపోవడం సరికాదన్నారు. ఇతరులు వార్డులకు వచ్చే నాయకులకు ఆ వార్డు పాత నాయకులు సంతోషంగా పని చేయాలంటే ముందుగా ఆ నాయకులతో చర్చిస్తే బాగుంటుందని అన్నారు. పార్టీ టికెట్లు ఇచ్చే విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు. కార్యకర్తలు సంతోషంగా పని చేస్తేనే టికెట్లు వచ్చిన నాయకులు గెలుస్తారని, లేకపోతే ఓడిపోవడం జరుగుతుందని, హుజురాబాద్ పట్టణంలో బిఆర్?స్ అభ్యర్థులే ఎక్కువ మంది గెలిచి చైర్ పర్సన్ కారు గుర్తు అభ్యర్థి అయ్యే పరిస్థితి ఉందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా టికెట్లు కేటాయించాలని, ఎవరైనా డబ్బు లేని వారు సీనియర్ పోటీకి నిలబడితే అందరూ కలిసి సహకరించి వారిని గెలిపించాలని అన్నారు. ఇప్పటికైనా వార్డులలో ఉన్న అనవసర పోటీని తగ్గించి కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని ఏకగ్రీవంగా అభ్యర్థులను నిలబెట్టాలని వారు కోరారు. తామంతా బిఆర్?స్ అభ్యర్థుల విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయడంలో ముందుంటామని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్?స్ నాయకులు పంజాల శ్రీధర్, ఇసాక్, కొమురయ్య, కొలిపాక సమ్మయ్య, తులసి లక్ష్మణమూర్తి, బత్తుల సమ్మయ్య, విరూపాక్ష లింగం, డిష్ రమేష్, సబ్బని రమేష్, సారయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి హైదరాబాద్ కు బదిలీ పై వెళుతున్న కేశీసారపు సమ్మయ్య కు గురువారం మున్సిపల్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గా సమ్మయ్య పదవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు తాను పని చేస్తూ అందరితో పని చేయించారని, అందరం కలిసి సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలని చెప్పే వారని అన్నారు. తన విధితో పాటు సమాజ ప్రయోజనాల కోసం పాటు పడే వ్యక్తి బదిలీ పై వెళ్లడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రికి మున్సిపాలిటీ నుండి ఎన్ని పనులు జరగాలో అన్ని రకాల పనులు అడగగానే చేసిన మంచి వ్యక్తి కమిషనర్



సమ్మయ్య అని అభినందించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయులు కమిషనర్ సమ్మయ్య ను ఘనంగా సన్మానించారు. పాఠశాల పిల్లల విద్యాభివృద్ధి కోసం సౌకర్యాలు నిమిత్తం తాము అడగగానే తమ పాఠశాలకు అన్ని రకాల సౌకర్యాలను కమిషనర్ సమ్మయ్య చేకూర్చారని అన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు రెంటాల బుచ్చయ్య, బిఆర్?స్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, డిటిఎఫ్ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, రవి శంకర్ శుక్ల, ఆసియా, మారుతి ప్రసాద్, సదానందం, మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఎస్ అశ్విని గాంధీ, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, ఎన్విరాన్ మెంట్ అధికారి సాయి, రాజయ్య, మెప్మా అధికారులు, సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మేడారం జాతర క్యాంపు ఏర్పాట్లను పరిశీలించిన రీజనల్ మేనేజర్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటు చేస్తున్న క్యాంపులో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు పర్యవేక్షించారు. క్యూ లైన్లు, టికెట్ బుకింగ్ బూత్లు తదితర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతి రెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) పి. మల్లేశం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంజనేయులు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, కరీంనగర్ బస్ స్టేషన్ మేనేజర్ ఎల్. మల్లేశం పాల్గొన్నారు.

# శాతవాహనలో 24న మెగా ఉద్యోగ మేళా

## - నిరుద్యోగులకు అద్భుతమైన అవకాశం- ఆచార్య ఉమేశ్

**సూర్య కరీంనగర్**




శాతవాహన విశ్వవిద్యాలయంలో ఈనెల 24న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య యు. ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ తెలిపారు. శాతవాహన వర్సిటీ-నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ కలిసి జనవరి 24న ఉదయం 9 గంటలకు విశ్వవిద్యాలయంలో ఉద్యోగ మేళా ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, రిటైర్డ్ ఐఏఎస్ ఆరంభించానున్నారు.ఈ మెగా జాబ్ మేళా లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఫార్మసీ, నర్సింగ్, హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, రిటైల్, ఎఫ్?ంసీజీ, మేనేజ్మెంట్ వంటి 60కిపైగా కార్పొరేట్ కంపెనీల్లో 5000 వేలకు పైగా ఉద్యోగాల్లో నియామకాలు ఉంటాయని జీతం సంవత్సరానికి కనీసం రూ. 1,20,000/- నుండి గరిష్టంగా రూ. 4,50,000 వరకు లభిస్తుందని పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐటీఐ, బీఈ/బీ.టెక్, ఎంఈ/ఎం.టెక్, బీఎస్సీ, బీ.కామ్, బీబీఏ, ఎంఎస్సీ, ఎం.కామ్, ఎంబీఏ, ఎంసీఏ, బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని జాబ్ మేళాలో పాల్గొన్న అభ్యర్థులలో కనీసం 25% నుండి 30% మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఈ మనోహర్, ఓఎస్డీ టూ వీసీ డాక్టర్ డి హరికాంత్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె పద్మావతి, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే బొమ్మకల్ గ్రామానికి చెందిన ర్యాకం వెంకటేష్, సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎలవేని వేణు అనువారు అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్ల నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.నిందితులపై కేసు నమోదుచేసి అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది.ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.



# 21వ డివిజన్ బీఆర్ఎస్ టికెట్ రేసులో డి.సంపత్



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 21వ డివిజన్ బీఆర్ఎస్ టికెట్ కోసం ఆశావహుల పోటీ ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో డి. సంపత్ పేరు బలంగా వినిపిస్తోంది. 2014లో అప్పటి 49వ డివిజన్‌లో కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలుపు అంచుల వరకు వెళ్లి స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ, ప్రజాసేవలో మాత్రం వెనుకడుగు వేయలేదని ఆయన చెబుతున్నారు. ఎన్నికల్లో ఓడిన తరువాత కూడా డివిజన్ ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించిన డి. సంపత్, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళల కోసం డీసీఎం వాహనాలు ఏర్పాటు చేయడం, దీపావళి పండుగకు ప్రతి ఇంటికి ప్రమిదలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరణ పొందారని స్థానికులు పేర్కొంటున్నారు. "ప్రజల కోసం పనిచేయడానికి పదవులు అవసరం లేదు" అనే భావనతో సేవా కార్యక్రమాలు కొనసాగించానని ఆయన అంటున్నారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కూడా డి. సంపత్ తన రాజకీయ బలం చూపించారు. 2012లో అర్బన్ బ్యాంక్ చరిత్రలో తొలిసారిగా ప్యానెల్‌కు చెందకుండా, స్వతంత్ర అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన ఘనత ఆయన ఖాతాలో ఉంది. ఇది ఆయనకు ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం 21వ డివిజన్ పరిధిలో "ప్రజల ఆశీర్వాదం నాకు ఉంది" అంటూ బీఆర్ఎస్ అధిష్టానాన్ని ఆశ్రయించిన డి. సంపత్, పార్టీ టికెట్ ఇస్తే గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పెద్దలకు నమస్కరిస్తూ, "ఒక్క అవకాశం ఇవ్వండి, సదా మీ సేవలో ఉంటాను" అంటూ ప్రజలతో పాటు నాయకత్వాన్ని కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక డివిజన్‌లో బలమైన అభ్యర్థిని బరిలో దింపాలనే బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగా డి. సంపత్ పేరు ప్రధానంగా చర్చకు రావడంతో, చివరకు పార్టీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

## ఆడ్తి దారుల సంఘం నాయకులకు సన్మానం

**సూర్య జమ్మికుంట**



కొత్తగా ఎన్నికైన ఆడ్తి దారుల సంక్షేమ సంఘం నాయకును గురువారం ఆత్మీయంగా సత్కరించారు గౌరవ అధ్యక్షుడు పాకాల రవీందర్ రెడ్డి, అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుత్తి కుమార్, కోశాధికారిక రావికంటి సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఆడ్తి దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని. అదేవిధంగా ఎల్లవేళలా వారి అందుబాటులో ఉంటూ వారి యొక్క క్షేమాలు చూసుకుంటానని అన్నారు. తనపై నమ్మకంతో నాలుగవసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్, పోల్సాని సంపత్ రావు, జనార్ధన్ రెడ్డి, రాకం రమేష్, కడారి రవి, ఎగితా అశోక్ ,మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్ , బచ్చు వీర లింగం, ముక్క శివకుమార్, నగునూరి రవీందర్, ముక్క జితేందర్, జి రాజమౌళి, అయిత యుగేందర్, కంశెట్టి ప్రకాష్, ముక్క నారాయణ, , చైర్మన్ స్వప్న సదానందం,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్,మామిడాల మనోహర్,కడిపికొండ శ్రీనివాస రెడ్డి, దోమకుంట్ల కైలాసం, రావికంటి బాబయ్య పాల్గొన్నారు.

## పెళ్లిపోరు గుట్ట సమ్మక-సారలమ్మ జాతరకు నిధులు మంజూరు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు - లాలపల్లె గ్రామాలకు సంబంధించిన గురువారం పెళ్లిపోరు గుట్టలో నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల కోసం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తమ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులను సమ్మక్క-సారలమ్మ గద్దెల చుట్టు ప్రక్కల ఫ్లోరింగ్ పనుల కోసం కేటాయించగా, సంబంధించిన పనులను ఇప్పటికే ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,నాయకులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు కప్పల ప్రవీణ్, వెంకట్ రెడ్డి, రంగు లతా శ్రీనివాస్ గౌడ్, జాతర కమిటీ అధ్యక్షుడు సాగర్, ఉపాధ్యక్షుడు అడ్డగుంట రవి, క్యాషియర్ కుమార్, వార్డు సభ్యుడు కార్తీక్, సీనియర్ నాయకుడు గుడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులకు అండగా ఉంటాం సర్పంచ్ల హామీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి పల్లె దవాఖానలో ఏడు గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లను వైద్య సిబ్బంది సన్మానించారు. సర్పంచ్ రాకేష్ మాట్లాడుతూ... ఆరోగ్య కేంద్రానికి ఎలాంటి అవసరం వచ్చినా తామంతా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. దవాఖానలో నెలకొన్న తాగునీరు, సెప్టిక్ ట్యాంక్ సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఆకాశ, ఏఎనం మంజుల ,ఆశ వర్కర్లు నవత ,సావిత్రి, జమున,లావణ్య,స్వప్న,ప్రేమలత,సరిత, ఏడు గ్రామాల ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామానికి ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుందాం

**- సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఈరోజు స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ముందుగా ఉపాధి హామీ కూలితో కొబ్బరికాయ కొట్టించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి జ్యోత్స్న-అరుణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో ఉపాధి హామీ గ్రామ అభివృద్ధికి తోడ్పడేలా పనులను సద్వినియోగం చేసుకుందామని అన్నారు, పని దినాలు నష్టపోకుండా కూలీలు సద్వినిగం చేసుకోవాలని ఉపాధి హామీ కూలీలకి గతంతో చూస్తే కూలి రేట్లను కూడా దేశవ్యాప్తంగా ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. అడవి ప్రాంతంలో నీళ్లు నిలువ ఉండేలా చిన్నపాటి చెక్కి డ్యాముల నిర్మాణానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులు కోరారు, ఉపాధి హామీ పథకంలో పలు రకాల పనులను ఉపయోగించుకునేందుకు గ్రామస్తులు అధికారులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్,ఏఎంసీ చైర్మన్ రాము నాయక్, వైస్ చైర్మన్, లక్ష్మణ్, వార్డు సభ్యులు భగవంతము,లావణ్య,రోజా-నవీన్ సురేష్,గోరె మీయా,లష్మినారాయణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సంగీత ధ్వని పరికరం అందజేత

**సూర్య,రాయికల్**



అయోధ్య ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ సిరిపురం లక్ష్మీ గంగాధర్ విద్యార్థుల సౌలభ్యం దృష్ట్యా రూ. 20 వేలు విలువ గల అహుజా కంపెనీ సౌండ్ బాక్స్ బ్లూటూత్ స్పీకర్‌ను పాఠశాలకు బహువరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొమురవెల్లి చిరంజీవి,ఎడమల జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏసిపి మాధవి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని తనుగుల, గంగ్రపల్లి, శంభునిపల్లి గ్రామాల్లో గత 50 ఏళ్లుగా జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర పోస్టర్‌ను హుజురాబాద్ ఏసిపి మాధవి, సిఐ రామ కృష్ణ గౌడ్, జాతర కమిటి చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ బత్తుల పాండు, తనుగుల, గంగ్రపల్లి, శంభునిపల్లి గ్రామాల సర్పంచుల ఆధ్వ ర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా బందోబస్త్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతరలో ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ బుర్ర శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జక్కే కిరణ్, తోట లక్ష్మణ్, నాయకులు సదా నందం, వెంకట్ రెడ్డి, రజినీకాంత్, బీరేందర్, రాజేశ్వర్ రావు, సమ్మారావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్న కొండలో క్లస్టర్ స్థాయి సీఎం కప్ పోటీలు

**సూర్య చొప్పదండి**



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు గ్రామాలు ఆర్నకొండ, చిట్యాలపల్లి, మంగళపల్లిల క్లస్టర్ స్థాయి సీఎం కప్-2 ఆటల పోటీలు కోకో,కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో సుమారుగా 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సన్నాహక సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ అధ్యక్షునిగా, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మి భూమయ్య పాల్గొని క్రీడాకారులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు క్రీడలు శారీరక,మానసిక ఆనందాన్ని ఇస్తాయని,భావోద్వేగాలను అదుపులో ఉంచుకొని స్నేహపూర్వకంగా గెలుపు ఓటములను స్వీకరించాలని కోరారు. క్రమశిక్షణ అలవాటు అవుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ జక్కుల అనిల్,వార్డు మెంబర్ మల్లేశం,ఆర్నకొండ గ్రామ పంచాయితీ కార్యదర్శి మునిగాల సాయి కృష్ణ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన నాగం చంద్రయ్య(48) అను అతను గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ కలహాల మూలంగా మనస్థాపం చెంది బుధవారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య యత్నం చేయగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గవర్నమెంట్ హాస్పిటల్ కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య నాగం లక్ష్మి ఫిర్యాదు మేరకు గన్నవరం ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినైనది.

## బిజెపిలో చేరిన మాజీ జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది మొన్నటి వరకు జడ్పీ చైర్మన్‌గా పని చేసిన ఇల్లంతకుంట మండలానికి చెందిన కనుమల్ల విజయ గణపతి గురువారం బిజెపి పార్టీలో చేరారు. కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ -గణపతి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో స్థాని కంగా హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో దేశం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కనుమల్ల విజయ గణపతి అన్నారు వారి నాయకత్వంలో పనిచేయడానికి తాము బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ బిజెపి, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, బిజెపి రాష్ట్ర క్యారవర్గ సభ్యులు పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతర రమేష్ యాదవ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులకు ఆసరాగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - జిల్లా కేంద్రంలో రూ.1కోటి 50 లక్షలతో వృద్ధాశ్రమం, డే కేర్ సెంటర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వృద్ధుల సంక్షేమం, సామాజిక భద్రత, గౌరవ ప్రదమైన జీవానాన్ని కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ వృద్ధాశ్రమాలను, బహుళ సేవల డే కేర్ కేంద్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11 జనవరి 2026 న వర్చువల్‌గా హైదరాబాద్‌లో ప్రారంభించారు. అదే క్రమం లో జగిత్యాల జిల్లా కేంద్రంలో 20 జనవరి 2026 న రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించడంతో జిల్లాలో వృద్ధులకు ఆసరాగా ఉంటూ వారి శారీరక, మానసిక, సామాజిక అవసరాలకు సమగ్ర పరిష్కారం అందించబడనుందని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వారి అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- వృద్ధాశ్రమ విశేషాలు**

జగిత్యాల మున్సిపల్ పరిధి లోని తారకరామా నగర్‌లో 1 ఎకరం 24 గుంటలు ప్రభుత్వం కేటాయించగా 50 మంది వృద్ధులకు ఆశ్రయంకు అన్ని సౌకర్యాలతో రూ. 1కోటి 50 లక్షల వ్యయంతో వృద్ధాశ్రమం నిర్మాణం పూర్తయ్యి ఈ నెల 20 న రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఇంచార్జి సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఆర్డీవో మధుసూదన్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాథము, సీనియర్ సిటిజెన్స్ జిల్లా, డివిజన్, మండల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆశ్రమంలో భద్రత కల్గిన నివాస వసతి, పోషకాహారం అందించేందుకు వంట గది, విశాలమైన భోజనశాల, నియమిత వైద్యపరీ




క్షలు, వైద్య సాయం, మందులు అందజేత, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపోందించేందుకు వినోదం, ఇండోర్ అట పాటల సదుపాయాలున్నాయి.

**- వృద్ధుల కోసం బహుళ సేవల డే కేర్ సెంటర్**

ఈ డే కేర్ సెంటర్ జగిత్యాల పట్టణ బైపాస్ రోడ్డులో బచ్ పన్ ప్లే పాఠశాల ఎదురుగా ఏర్పాటు చేయగా 20జనవరి 2026 న రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి ప్రారంభించిగా ఈ కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి బి నరేష్, సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సీనియర్ సిటిజన్స్ జిల్లా, డివిజన్, మండల, గ్రామాల ప్రతినిధులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

**- డే కేర్ సెంటర్లో సదుపాయాలు**

100 మందికి పైగా సీనియర్ సిటిజెన్స్ సంరక్షణ, కాలాక్షేపం కోసం ఫిజియో తెరపీ, జిమ్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేశారు చెస్, క్యారం, తో పాటు సులభమైన ఆటలు ఆడిస్తారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. 60 ఏళ్ళు నిండిన వారు ఈ కేంద్రంలో సౌకర్యాలు సద్వినియోగం చేసుకునే వీలు కల్పించారు.

**- వృద్ధులకు అండగా ప్రభుత్వం**

వయోవృద్ధుల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రులు వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం అమలు చేయడం లో దేశంలో ప్రథమ స్థానము లో ఉన్న తెలంగాణ రాష్ట్రములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో జగిత్యాల జిల్లా కేంద్రంలో వృద్ధాశ్రమము, డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం హర్షనీయం. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వృద్ధుల సంరక్షణ చట్టాన్ని అమలులో రాష్ట్రములో నెంబర్ వన్‌గా జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి లు నిలిచారు. అయితే ఆర్డీవోలు ఇచ్చిన తీర్పులు బేఖాతారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు పోలీసు అధికారులు, ట్రిబ్యునల్ అధికారులు వెంటనే తీసుకోవాలని, మా అసోసియేషన్ సేవల కోసం జిల్లా కేంద్రం లోని దరూర్ క్యాంప్ లో ప్రభుత్వ స్థలము కేటాయించి, ప్రభుత్వ నిధులతో నిర్మించి మాకు స్వాదీనము చేయాలని ప్రభుత్వంను కోరుతున్నాము. కన్నవారిని నిరాదరించే ఉద్యోగుల జీతం లో 10నుంచి 15,శాతం కోత విధించేలా ప్రత్యేక చట్టం తెస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా అసోసియే షన్ తరపున కృతజ్ఞతలు.

**- హరి అశోక్ కుమార్,**
**జిల్లా అధ్యక్షులు,**
**తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్,**
**జగిత్యాల జిల్లా**



# జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పర్యటన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ కొత్త కోట సీత దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు వచన కుమార్, వందన గౌడ్, మర్రిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్ గురువారం జగిత్యాల జిల్లాలో అధికారిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలసి జిల్లాలో అమలవుతున్న బాలల సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించి, పిల్లల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖలు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమిష్టి కృషితో పిల్లల సంక్షేమాన్ని మెరుగుపరచాలని సూచించారు. పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు జిల్లా




లోని పుడూరు అంగన్వాడి కేంద్రం, కొడిమ్యాల, మల్యాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మల్యాల, మేడిపల్లి, మోహన్రావుపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, జగిత్యాల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్), జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రి, లక్ష్మీపూర్ లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మేడిపల్లి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్శనల్లో విద్యా వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు, శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. బాలల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య అందించడం, పిల్లలకు సురక్షితమైన అనుకూలమైన వాతావరణం కల్పించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యమని కమిషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి కే రాజ్ కుమార్, సిడీపీఓలు, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**- జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సింగరేణి సంస్థ రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సంబంధిత అధికారులతో గురువారం జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 26న నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక ఎపిజె అబ్దుల్ కలాం క్రీడా మైదానం నందు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుంచి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తెలిపారు. వేడుకలకు వచ్చే



వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎసటు జీఎం మాలోత్ రాముడు, పర్సనల్ విభాగాధిపతి అరవింద్ రావు,డిజిఎం (ఐఈడీ) చంద్రశేఖర్, మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం (ఎఫ్ & ఎ) వెంకటరాంచంద్ర, అప్టి డిజిఎం హుస్సేన్, డిజిఎం సివిల్ బాలరాజు, డిజిఎం వర్క్ షాప్ చక్రవర్తి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, పర్యావరణ అధికారి వేణు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, తదితర విగాధిపతులు పాల్గోన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్-2026 ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొలిపాక సారయ్య అధ్యక్షతన అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) జల్ద అరుణశ్రీ చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్-2026 ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలి, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయం చేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేస్తూ అందరిమన్ననలను పొందాలని పిలుపునిచ్చారు. మొదట అరుణశ్రీని కలిసిన సంఘ సభ్యులు సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్, ధర్మపురి శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బండి సంతోష్ భార్గవ్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణలతో పాటు ప్రాథమిక సభ్యులు చింతకింది శ్రీనివాస్, దొంతుల సురేష్, డాక్టర్ ఒల్లాల రామకృష్ణ, కోడూరి రమేష్, దుస్స రవీందర్, గుడిమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రొంపికుంటలో మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పద్మశాలి సేవా సంఘం



ఆధ్వర్యంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కమాన్పూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు, సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడుతూ మృత్యువును జయించిన పరమశివ భక్తులను వారి మార్గంలో ప్రజలందరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రొంపికుంట పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుందారపు శంకర్, వార్డు సభ్యులు కొండి అనిల్ కుమార్, కవిత కుందారపు శ్రావణ్, మాజీ ఎంపీటీసీ చొప్పరి గట్టయ్య, మాజీ ఉప సర్పంచ్ కొండి శంకర్, మాజీ వార్డు సభ్యులు పడాల సరోజన మల్లేష్, తోట బాలకృష్ణ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాండ్ల రాజయ్య, కుందారపు శంకరయ్య, మాటేటి దామోదర్, కొండి రాజయ్య, కొండి నారాయణ, వడ్లకొండ నరసయ్య, గుమ్మడి అనిల్, పులిపాక బొంద్యాలు, గజ్జల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో కత్తిపోట్ల కలకలం

**- ముగ్గురుపై కేసు నమోదు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం కత్తితో జరిగిన దాడి కలకలం సృష్టించింది. గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మహమ్మద్ అమన్ ఖాన్ అనే యువకుడు ప్రేమించిన అమ్మాయిని వేరే యువకుడితో పెళ్లి నిశ్చయం చేస్తున్నారని



తెలుసుకుని తల్లిదండ్రులతో కలిసి అమ్మాయి ఇంటికి వెళ్లి గొడవ చేయగా అక్కడకి వచ్చిన దుంపల వినీత్ తో అమన్ ఖాన్ గొడవ పెట్టుకుని నీవు ఈ అమ్మాయిని ఎలా పెళ్లి చేసుకుంటావో చూస్తానని తనతో తెచ్చుకున్న కత్తితో వినీత్ పై దాడి చేయగా మెడ, చేతులపై గాయాలు అయ్యాయి. కత్తిపోట్లకు గురైన వినీత్ సిరిసిల్లలో ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వివరించారు. బాధితుడి తండ్రి మైసయ్య ఫిర్యాదు చేయగా అమన్ ఖాన్, అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**

రాయికల్ మాజీ ఎంపిటిసి సింగని రమేష్,సింగనీ గణేష్ తల్లి రాజు భాయి మరణించగా, వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరివెంట రాయికల్ పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.



### బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే

# చొప్పదండి అభివృద్ధి కుంటుపడింది

**- చొప్పదండి మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా - డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్**

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి కుంటుపడిందని కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చొప్పదండి పట్టణం అన్ని రంగాలలో వెనకబాటుకు గురైందని మేజర్ గ్రామ పంచాయతీ నుండి గత పాలకులు మున్సిపాలిటీగా మార్చిన అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో చొప్పదండి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న ఏకైక మున్సిపాలిటి చొప్పదండి పట్టణాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి మాటల వరకే పరిమితం చేసిన నాయకులు మళ్ళీ ఎన్నికల ముందు హడావుడి చేయడం చూస్తుంటే వాళ్ల దీనస్థితికి నవ్వాలో



ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రితో పాటు సెంట్రల్ లైటింగ్ పనులకు అప్పటి నాయకులు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నిధుల విడుదల విషయంలో శ్రద్ధ చూపెట్టలేదని, కానీ కమీషన్ల కోసం ఆదరా బాదరగా పనులు ప్రారంభించి ఇప్పుడు ఆయనే నిరసన ర్యాలీ చేయడం చూస్తుంటే ఆయనకి పట్టణంపై ఆయనకున్న అవగాహన ఏపాటిదో కనిపిస్తుందన్నారు. చొప్పదండి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే క్రమంలో సెంట్రల్ లైటింగ్, ఆసుపత్రి పనులలో వేగం పెంచి 90 శాతం పూర్తి చేసుకోవడమే కాకుండా తొందరలోనే పూర్తి చేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గట్టి పట్టుదలతో ఉన్నారన్నారు. ప్రతి వార్డ్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, హైమాస్ లైట్లు, కుల సంఘాల భవనాలకు నిధులు అందించిన ఘనత సత్యంకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిపల్లి సత్యం నాయకత్వంలో చొప్పదండి పట్టణానికి 110 ఇందిరమ్మ ఇండ్లు, స్థలం లేని 168 మంది నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, 3500 రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ తదితర పనులను ఓర్వలేక, గత పది సంవత్సరాల్లో ఎక్కడా సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకోని మీకు ఇప్పుడు ప్రజల వద్దకు వచ్చి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చొప్పదండి పట్టణంలోని 14వ వార్డ్‌లలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, అధికార ప్రతినిధి కొట్టే అశోక్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ ముద్దసాని రంగన్న గుంటి స్వరూప గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్ గన్ను శ్రీనివాసరెడ్డి లింగాల ఆనంద్ మండల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగర రాజకీయాల్లో వెలిచాల రాజేందర్ రావు వ్యవహార శైలి ప్రమాదకరంగా మారిందని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం కరీంనగర్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెలిచాల రాజేందర్ రావు నగరంలో చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజల మధ్య పని చేయకుండా, డబ్బు బలంతో రాజకీయాల్లో నిలదొక్కుకోవాలని చూస్తున్నారని, అక్రమ కాంట్రాక్టులు, దొంగ బిల్లుల ద్వారా సంపాదించిన డబ్బుతో పదవులు కొనుగోలు చేసే ధోరణి కనిపిస్తోందని మండిప



డ్డారు. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులను పక్కన పెట్టి, పదేళ్ల పాటు ప్రతిపక్షంలో పనిచేసిన నాయకులను అవమానించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోనే రాజేందర్ రావుపై అసంతృప్తి ఉందని, ఆ పార్టీ సమావేశాల్లోనే ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు.గత 35 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉండి, ప్రజల మధ్య పని చేస్తూ రాజకీయ జీవితాన్ని నిర్మించుకున్నామని సునీల్ రావు తెలిపారు. ఐదు సార్లు ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులమని, ప్రజల మద్దతు, ఆశీర్వాదాలతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కరీంనగర్ నగరం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజల కళ్లకు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించిన ఆయన, తమపై ఒక్క ఆరోపణ చేసినా వంద నిజాలు బయటపెడతామని అన్నారు. ప్రజలను మభ్యపెట్టే చిల్లర రాజకీయాలు రాజనీతి కాదని, ప్రజల సమస్యలపై అవగాహన లేని వారు రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో 42వ డివిజన్ బీజేపీ నాయకులు ఉపేందర్, కన్నం శ్రీనివాస్, వెంకట్ రావు, పండుగ నాగరాజు, ప్రభాకర్, ఉయ్యాల శ్రీనివాస్‌తో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానంద కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నేడు కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వారి సౌజన్యంతో ఆరైవ్ అలైవ్ - 2026 పేరిట రోడ్డు భద్రత అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ భద్రతతో ప్రయాణంలో గమ్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి హెల్మెట్ ధరించి భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. జీవితం ఎంతో విలువైనదని మీ తల్లిదండ్రులు కన్న కలలను, మీ యొక్క ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు చేరాలు శ్రీనివాస రావు మాట్లాడుతూ జీవితం యొక్క విలువ తెలుసుకొని రోడ్డు భద్రత నిబంధనల పట్ల సమాజాన్ని చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి.సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, ఎ.ఒ.బి. శ్రావణ్ కుమార్, బి.రామేశ్వర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## సిర్సపల్లిలో బైక్ చోరీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఎడవెల్లి సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి ఇంటి ముందు నిలిపిన మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. రాత్రి పార్కు చేసిన బైకు తెల్లవారి చూసేసరికి లేకపోవడంతో ఆశ్చర్యపోయానని, చుట్టుపక్కల వెతికిన లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్యాథ్ ల్యాబ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో గుండె సంబంధిత సమస్యలను నిర్ధారణ, చికిత్స కోసం ఏర్పాటు చేస్తున్న క్యాథ్ ల్యాబ్ నిర్మాణ పనులను గురువారం రామగుండం శాసనసభ్యులు ముక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాథ్ ల్యాబ్ అందుబాటులోకి వస్తే ఇక్కడి ప్రజలు గుండె సంబంధిత చికిత్సల కోసం కరీంనగర్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే వైద్య సేవలు పొందవచ్చునని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాకపోకలకు సౌలభ్యంగా ఉండేలా హాస్పటల్‌కు రెండు ప్రవేశ మార్గాలు ఉండాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం రామగుండం జడ్పీహెచస్ హై స్కూల్‌లో రూ.4 కోట్ల వ్యయంతో చేపడుతున్న నూతన భవనం నిర్మాణం, స్కూల్ కిచెన్-డైనింగ్ హాల్, అడిటోరియం, ప్లే గ్రౌండ్ లో రన్నింగ్ ట్రాక్ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరిశీలించారు.

## జిఎం కార్యాలయంలో కోతుల హల్ చల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీలోని ఆర్జీ-3, అడ్రియాల జీఎం కార్యాలయంలో గురువారం కోతులు హల్ చల్ చేశాయి. గుంపులుగా వచ్చిన కోతులు జీఎం కార్యాలయం ఆవరణలోని పార్క్‌లో బైఠాయించాయి. కాగా విధులకు వచ్చిన ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేశాయి. ప్రతి రోజు ఇదే తంతు కావడంతో ఉద్యోగులు ఏమి చేయలేక పోతున్నారు.

## హేమంత ఋతువు... రాలుతున్న రావి ఆకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ-జూలపల్లి ప్రధాన రహ దారిలో సింగరేణి యాజమాన్యం సుమారు 100కు పైగా రావి చెట్లు పెట్టింది. ప్రస్తుతం హేమంత ఋతువు కావడంతో చెట్లకు ఉన్న ఆకులు రాలి బోసిపోతు న్నాయి. శిశిర ఋతువు (ఫిబ్రవరి) వరకు పూర్తిగా ఆకులు రాలిపోతాయి. వసంత ఋతువు (మార్చి) నుండి మళ్ళీ రావి చెట్లు ఈగురిస్తాయి. రావి ఆకులు రాలిపోయి బోసి పోతున్న చెట్లను స్థానికులు వింతగా చూస్తున్నారు. వీటికి ఏదైనా వ్యాధి తగిలిందా అని చర్చించుకుంటున్నారు.

## హరిత సేన చాలెంజ్‌లో... మొక్క నాటిన విద్యార్థి ముదం నవదీప్

**సూర్య, బోయినపల్లి**

మాజీ రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో బోయినపల్లి మండలం తడగొండ లోనీ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్నూరు కాపు సంఘం ఆవరణలో మొక్క నాటిన ముదం కమలాకర్ కళా, పెద్ద కుమారుడు ముదం నవదీప్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యా వరణ ప్రేమికులు జోగినిపల్లి సంతోష్ కుమార్ భావితరాల భవిష్యత్తు కోసం చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మా కుమారిని జన్మ దినం సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలిని కోరుతున్నాను. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్, మున్నూరు కాపు సంఘం అధ్య క్షుడు వార్డ్ సభ్యులు బుర్ర రాజు, రమ,పొన్నం తిరుపతి, కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.